(DEEMED TO BE UNIVERSITY)

National Service Scheme



SERVICE | DISCIPLINE | UNITY | DEVELOPMENT

NSS BROCHURE

• 2025-26 •

SERVICE
To the Society

DISCIPLINE
In Action

UNITY
In Diversity

DEVELOPMENT
For a Better Tomorrow

GLOBAL VISION
Local Impact

"We don't just aim to change the world, we aim to build a better world together."

Purpose

KL University's National Service program is designed to promote civic responsibility and instill a sense of community among students. It aims to provide students with opportunities to serve their community and develop leadership skills.

Scope

The program encompasses a variety of activities, from hands-on Events and workshops to leadership development programs and community engagement initiatives.

ORGANOGRAM

Regional Director
NSS Regional Directorate A.P & Telangana

State NSS Officer
AP State NSS cell

Registrar
KLEF

Dean
Student Affairs

Programme Co-Ordinator
NSS Cell , KLEF

KLEF College of Engineering
PO's & Volunteers

KLEF College of Arts & Science
PO's & Volunteers

KLEF College of Architecture
PO's & Volunteers

KLEF College of COM & MGMT
PO's & Volunteers

KLEF College of Pharmacy
PO's & Volunteers

KLEF OFF Campuses
PO's & Volunteers

KLEF College of Law
PO's & Volunteers

KLEF College of Agriculture
PO's & Volunteers

NSS Programme officers details for the academic year 2025-26

Name of the Officer	Designation	DEP	Mail ID
Mr. G. Anjaneyulu	Asst. Professor	CSE-1	ganjaneyulu@kluniversity.in
Dr. Ch. Nagamani	Assoc. Professor	CSE-2	chnagamani@kluniversity.in
Mr. R. Vijay	Asst. Professor	CSE-3	rvijay@kluniversity.in
Mr. G. Mohana Rao	Asst. Professor	CSE-4	gangavarapumohanarao@kluniversity.in
Mr. V. Joe Nithin	Asst. Professor	AI&DS	vjoenithin@kluniversity.in
Mrs. N. Praveena	Asst. Professor	CS&IT	npraveena@kluniversity.in
Dr. K. Venkata Kishore	Asst. Professor	ECE	venkatakishore@kluniversity.in
Mrs. P. Sivani	Asst. Professor	ECE	psivani@kluniversity.in
Mr. A. Aditya	Asst. Professor	IOT	aaditya@kluniversity.in
Dr. K. Vineela	Asst. Professor	Agriculture	kvineela@kluniversity.in
Dr. S. Pradeep Kumar	Asst. Professor	Agriculture	spradeepkumar@kluniversity.in
Dr. R. Supriya	Asst. Professor	Pharmacy	nandanasupriya@kluniversity.in
Dr. D. Usha Rani	Assoc. Professor	MCA	ushareddy@kluniversity.in
Ar. T. Holy Jeremy	Asst. Professor	B.Arch	holyjeremy@kluniversity.in
Dr. K. Sarada	Asst. Professor	Law	saradakalli@kluniversity.in
Dr. K.V.V. Raju	Assoc. Professor	MBA	Raju8187@kluniversity.in
Dr. D. Kalyan	Assoc. Professor	EEE	kalyandusarlapudi@kluniversity.in
Dr. M. Sudhamani	Assoc. Professor	BT, FT	sudhamani@kluniversity.in
Dr. Ch. Venkateswarlu	Asst. Professor	BBA	venkateswarluchandu@kluniversity.in
Dr. M. Subramanyam	Assoc. Professor	Commerce	msubramanyam@kluniversity.in

OBJECTIVES & BENEFITS OF KLEF NSS

1. Develop Civic Responsibility
2. Enhance Leadership Skills
3. Build Essential Skills
4. Promote Personal Growth








KLEF NSS Adopted Villages details A.Y 2025-26

Pedakonduru

Pedapalem

Godavarru

Veerlapalem

Nutakki

Chirravuru

Mellampudi

Prathuru

Vaddeswaram

Srungarapuram

Kolanukonda

Revendrapadu

Ramachandrapuram

Ippatam

Atmakuru

Pedavadlapudi

Gundimeda

Kothapalem

Chinapalem

Tummapudi

KLEF NSS EVENTS CONDUCTED

JAN, 2026

01. Awareness on Good & Bad Touch on 02-01-2026 at Prathuru, BCA





02. Awareness on Road Safety & Traffice Rules on 03-01-2026 at Atmakur, ECE



03. Seasonal Diseases Awareness Campaign on 05-01-2026 at Kolanukonda, Pharmacy



04. Child Marriage Prevention & Women Safety Protection on 07-01-2026 at Kolanukonda, SP Camp, KLCP





05. Free Mega Medical Camp for Villagers on 09-01-2026 at Kolanukonda, SP Camp, KLCOP





ఆంధ్రప్రభ

కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక వైద్యశిబిరం

వైద్యపరీక్షలు చేస్తున్న సిబ్బంది

తాడేపల్లి, జనవరి 9 (ఆంధ్రప్రభ)-కెఎల్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ మరియు కాలేజ్ ఆఫ్ ఫార్మశీ యూనిట్-12 విభాగ ఏడు రోజులపాటు చేపట్టిన ప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం కొలనకొండలో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తెలిపారు. అమరావతి ఐ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ కే. శైలజ, డాక్టర్ ఎన్ వేణు, మెడ్ స్టార్ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ చంద్రశేఖర్, జనరల్ మెడిసిన్ డాక్టర్ చంద్రశేఖర్, దుహిత డెంటల్ హాస్పిటల్ డాక్టర్ శశిధర్, ఇయర్ జాబ్ (విడికిటి సమస్యలు) టెక్నీషియన్ కిరణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ ఎండి షంషుద్దీన్ తదితరులు బిపి, షుగరు, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సలహాలు, మందులు ఉచితంగా అందజేసినట్లు ఫార్మశీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చక్రవర్తి తెలిపారు. గ్రామ పెద్దలు ఎస్. నాగేశ్వరరావు వైద్య శిబిరానికి అవసరమైన సహకారం అందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్ సుప్రియ, సమన్వయకర్త పి. సురేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి శ్రీకాంత్ రెడ్డిలను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి పార్థసారథి వర్మ, ప్రొవిసీలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్రావు డాక్టర్ కే రాజశేఖర్ రావు, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.

10/01/2026 | Guntur | Page : 15
Source : https://epaper.prabhanews.com

06. Nasha Mukt Bharat Initiative with TB Awareness on 10-01-2026 at Kolanukonda, SP Camp





07. Celebrations of Parakrama Diwas on 23-01-2025 at Verlapalem, CSE-4





ఆంధ్రప్రభ

నేతాజీ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం



ర్యాలీ చేస్తున్న కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

దుగ్గిరాల, జనవరి 23, (ఆంధ్రప్రభ) : స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని కెఎల్ యూనివర్శిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం నేతాజీ 128వ జయంతి సందర్భంగా కెఎల్ యు ఎన్ఎస్ఎస్, సీఎస్ఈ-4 ఆధ్వర్యంలో దుగ్గిరాల మండలంలోని వీర్లపాలెం గ్రామంలోని నేతాజీ విగ్రహానికి సర్పంచ్ బి.శ్రీనివాసరెడ్డి, హెచ్ఓడీ డాక్టర్ టి.పవన్ కుమార్, అధ్యాపకులు జి.మోహనరావు తదితరులు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం వాలంటీర్లు మానవహారంగా ఏర్పడి నేతాజీ ఆశయాలను స్మరించుకుంటూ పరాక్రమ దివస్ ర్యాలీ ప్రతిజ్ఞ చేశారు. యూనివర్శిటీ పీవీ డాక్టర్ జ.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ తదితరులు నివాళులర్పించారు.

24/01/2026 | Guntur | Page : 7
Source : https://epaper.prabhanews.com

సాక్షి

మంగళగిరి

నేతాజీ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

మనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



నేతాజీ ఆశయాలను స్మరిస్తూ ప్రతిజ్ఞ చేస్తున్న వలంటీర్లు

తాడేపల్లి రూరల్. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని కేఎల్‌యూ స్టూడెంట్ అఫైర్స్, డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం నేతాజీ జయంతి సందర్భంగా తాడేపల్లి రూరల్ పరిధి వడ్డేశ్వరం కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్, సీఎస్ఈ-4 ఆధ్వర్యంలో దుగ్గిరాల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో అయన విగ్రహాన్ని పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతాజీ పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.శ్రీనివాసరెడ్డి, వర్సిటీ హెచ్ఓడీ డాక్టర్ టి.పవన్‌కుమార్, అధ్యాపకులు జి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన వలంటీర్లను వర్సిటీ వీసీ పార్థసారథివర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ప్రసాద్, డాక్టర్ కె.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ తదితరులు అభినందించారు.

24/01/2026 | Mangalagiri | Page : 3
Source : https://epaper.sakshi.com/

08. Sexual Harassment Through Social Media on 24-01-2026 at Tummapudi





9. Awareness on Polio Vaccination for Children by Volunteers



సూర్య

www.suryaa.com

28 Jan 2026 - Page 8

పోలియో రహిత భవిష్యత్తును నిర్మిద్దాం



మంగళగిరి మేజర్ న్యూస్ : దేశ భవిష్యత్తు బాలల ఆరోగ్యంపై ఆధారపడి ఉందని, పిల్లలను ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధుల్లో పోలియో ఒకటని, ఈ వైరస్ కారణంగా పిల్లల్లో శాశ్వత వైకల్యం కలిగే ప్రమాదం ఉందని, నమాజం కృషితోనే పోలియో రహిత భవిష్యత్తును నిర్మించగలమని కెఎల్ యూనివర్సిటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ సూచించారు. సరైన సమయంలో పోలియో డ్రాప్స్ మరియు టీకాలు అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మంగళగిరి మండలంలోని నూతక్కి గ్రామంలో ఎన్ఎస్ఎస్, సీఎస్ఐటీ విభాగం ఆధ్వర్యంలో వాలంటీర్ల గ్రూపులుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా ప్రభుత్వం చేపడుతున్న జాతీయ పోలియో నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాల్లో పోలియో డ్రాప్స్, టీకా వేయించాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్. ప్రవీణ అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, సంరక్షకులు తమ పిల్లలకు పుట్టిన వెంటనే, 6 వారాలు, 10 వారాలు, 14 వారాలు, 16–24 నెలల మధ్య డ్రాప్స్, టీకాలు ఇప్పించాలని టీకాల ప్రాధాన్యతను గుర్తించాలని, పోలియో టీకాలు సురక్షితమైనవని, ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని వైద్యులు స్పష్టం చేస్తున్నారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి వివరించారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన పి.సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ పీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రొపీసీలు డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖర్ రావు, డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.

ABN ఆంధ్రజ్యోతి

పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం

మంగళగిరి సిటీ, జనవరి 27 (ఆంధ్రజ్యోతి): పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కేఎల్ యూనివర్సిటీ స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ కేఆర్ఎస్ ప్రసాద్ పిలుపునిచ్చారు. కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్, సీఎస్ఐడీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థి వలంటీర్లు బృందాలుగా ఏర్పడి మంగళగిరి మండలం నూతక్కి గ్రామంలో మంగళవారం పోలియో దేశ భవిష్యత్తు బాలల ఆరోగ్యంపై ఆధారపడి ఉందని, పిల్లలను ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధుల్లో పోలియో ఒకటని, ఈ వైరస్ కారణంగా పిల్లల్లో శాశ్వత వైకల్యం కలిగే ప్రమాదం ఉందని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవీణ, కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, సురేష్ వలంటీర్లు పాల్గొన్నారు.

28/01/2026 | Guntur District | Page : 9
Source : https://epaper.andhrajyothy.com

సాక్షి

పోలియో రహిత సమాజమే లక్ష్యం



మంగళగిరి టౌన్: పోలియో రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు అందరూ బాధ్యతగా కృషి చేయాలని కేఎల్ వర్సిటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళగిరి మండలం నూతక్కి గ్రామంలో వర్సిటీ ఎన్ఎస్ఎస్, సీఎస్ఐటీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు బాలల ఆరోగ్యంపై ఆధారపడి ఉందని వివరించారు. పిల్లలను ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధుల్లో పోలీయో ఒకటని.. దీనిని నిర్మూలించేందుకు 0–5 సంవత్సరాల లోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. సరైన సమయంలో పోలియో చుక్కలు, టీకాలు అందించడం ద్వారా పోలియోను నివారించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.ప్రవీణ, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

28/01/2026 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

10. Awareness on Single Use Plastic on 29-01-2026 at Godavarru, AI&DS













ఈనాడు
epaper.eenadu.net

ప్లాస్టిక్‌తో క్యాన్సర్ ముప్పు

గొడవర్రు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: వేడి వేడి పదార్థాలు ప్లాస్టిక్ సంచుల్లో వేయడం వల్ల ఆ వేడికి ప్లాస్టిక్ కరిగి శరీరంలోకి చేరి క్యాన్సర్‌గా మారతాయని కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజలకు వివరించారు. గురువారం వారు స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో గొడవర్రులో పర్యటించారు.

Date : 30/01/2026 EditionName : ANDHRA PRADESH(AMARAVATI GUNTUR) PageNo :

ఆంధ్రప్రభ



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో క్యాన్సర్‌ముప్పు

దుగ్గిరాల జనవరి 29(ఆంధ్రప్రభ): ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వలన క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని కేఎల్ యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ అన్నారు.ఎన్ఎస్ఎస్, ఏఏ,డీఎస్ విభాగాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని గొడవర్రు గ్రామంలో గురువారం ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు గురించి ప్రజలకి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ జీవితంలో ఒక భాగమైపోయిందని, వేడివేడి ఆహార పదార్థాలు ప్లాస్టిక్ కవర్స్ లో పార్సిల్ చేయటం వలన ఆ వేడికి ప్లాస్టిక్ కరిగి మైక్రో ప్లాస్టిక్ కణాలు శరీరంలోకి చేరి క్యాన్సర్ కారకాలుగా మారుతాయని ప్రజలకి వాలంటీర్లు అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ఎమన్వయకర్తగా వ్యవహరించిన పి. సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ యాజమాన్యం, హెచ్ ఓ డి లు అభినందించారు.

30/01/2026 | Guntur | Page : 9
Source : https://epaper.prabhanews.com

11. NSS volunteers are cleaning public places





KLEF NSS EVENTS CONDUCTED

Feb, 2026

01. Run for a Cancer free



02. Managing Stress in the Modern World



సాక్షి

కేఎల్‌యూలో ఒత్తిడి నియంత్రణపై అవగాహన

తాడేపల్లి రూరల్: వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో సీఎస్ఐటీ, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఆధునిక జీవనంలో ఒత్తిడి నియంత్రణ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెంధిని సిటీ హాస్పిటల్ నిద్ర, అలర్జీ, శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ కె.రామకుమార్‌లు విచ్చేసి మాట్లాడారు. నేటి ఆధునిక జీవనంలో ఒత్తిడి ప్రతి వ్యక్తి జీవితంలో విడదీయలేని అంశంగా మారిందని అన్నారు. అధిక ఒత్తిడి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ధ్యానం, యోగా, ప్రాణాయామం, నిత్య వ్యాయామం వంటివి ఒత్తిడికి వైద్యం వంటివి అని అన్నారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రెడ్డిని డాక్టర్ ప్రవీణ్ కృష్ణ, డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ తదితరులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, డాక్టర్ హబీబుల్లా ఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.ప్రవీణ, విభాగాధిపతి డాక్టర్ ఎం.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ శివప్రసాద్ రెడ్డిని సత్కరిస్తున్న హెచ్ఓడీ డాక్టర్ ప్రవీణ్ కృష్ణ

11/02/2026 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

ABN ఆంధ్రజ్యోతి

ఆధునిక జీవనంలో ఒత్తిడి నియంత్రణ అవసరం

తాడేపల్లి, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): ఆధునిక జీవనంలో ఒత్తిడి ప్రతి వ్యక్తి జీవితంలో విడదీయలేని అంశంగా మారిందని డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు తెలిపారు. విద్య, ఉద్యోగం, పోటీ ప్రపంచం, ఆర్థిక సమస్యలు, సాంకేతికతపై అధికంగా ఆధారపడడం వంటి కారణాల వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుందని సెంథిని సిటీ హాస్పిటల్ నిద్ర, అలర్జీ, శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ కె.రామకుమార్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం 'ఆధునిక జీవనంలో ఒత్తిడి నియంత్రణ' అనే అంశంపై సీఎస్ఐటీ, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కేఎల్‌యూలో నిర్వహించిన గెస్ట్ లెక్చర్ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నిరంతరం ఒత్తిడి మానవుడి శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అధిక ఒత్తిడి వల్ల నిద్రలేమి, ఆందోళన, చిరాకు, డిప్రెషన్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని వారు హెచ్చరించారు. ముఖ్యంగా యువత, ఉద్యోగులు మరియు విద్యార్థుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోందని, ఈ సమస్యలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఒత్తిడిని నియంత్రించేందుకు అనుసరించాల్సిన మార్గాలను వివరించారు. ధ్యానం, యోగ, ప్రాణాయామం, నిత్య వ్యాయామం చేయడం, సరైన నిద్ర, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఒత్తిడినిగణనీయంగా తగ్గించవచ్చని, సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, పనిచిత్రాంతికి సమతుల్యం పాటించడం కూడా ఎంతో ముఖ్య మని విభాగాధిపతి డాక్టర్ ఎవిప్రవీన్ కృష్ణ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా మరియు డిజిటల్ పరికరాల అధిక వినియోగం కూడా మానసిక ఒత్తిడికి ప్రధాన కారణమవుతున్నదని, వాటిని వీలైనంత మేరకు తగ్గించుకోవాలని సూచించారు. సానుకూల ఆలోచనలు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో ఎక్కువ సమయం గడపడం, అభిరుచులకు తగిన కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని ప్రత్యేక మ్యాయు విభాగాధిపతి డాక్టర్ ఎం.భాస్కర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సమాజంలో ఆరోగ్యకరమైన మరియు సంతోషభరితమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగాం కోఆర్డినేటర్ పీ.శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డాక్టర్ హబీబుల్లాఖాన్‌లు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ శివప్రసాదిరెడ్డిని సత్కరిస్తున్న హెచ్ఓడీ ప్రవీణ్ కృష్ణ. డీన్ కేఆర్ఎస్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్

11/02/2026 | Guntur District | Page : 9
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

ఆధునిక జీవనంలో ఒత్తిడి నియంత్రణ అవసరం

తాడేపల్లి, ఫిబ్రవరి10 (ఆంధ్రప్రభ). నేటి వేగవంతమైన ఆధునిక జీవనంలో ఒత్తిడి ప్రతి వ్యక్తి జీవితం లో విడదీయలేని అంశంగా మారిందని, విద్య, ఉద్యోగం, పోటీ ప్రపంచం, ఆర్థిక సమస్యలు, కుటుంబ బాధ్యతలు, సాంకేతికపై అధికంగా ఆధారపడటం వంటి కారణాల వలన మానసిక ఒత్తిడి పెరుగుతుందని సెంథిని సిటీ హాస్పిటల్ నిద్ర, అలర్జీ, శ్వాసకోశ వ్యాధుల నిపుణులు డాక్టర్ శివ ప్రసాద్ రెడ్డి, కన్సల్టెంట్ క్రిటికల్‌కేర్ వైద్య నిపుణులు డాక్టర్ కె.రామకుమార్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం ఆధునిక జీవనంలో ఒత్తిడి నియంత్రణ అనే అంశంపై సీఎస్ఐటీ , ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన గెస్ట్ లెక్చర్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ నిరంతర ఒత్తిడి మానవుని శారీరక మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, అధిక ఒత్తిడి వల్ల నిద్రలేమి, ఆందోళన, చిరాకు, డిప్రెషన్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని వారు హెచ్చరించారు. ముఖ్యంగా యువత, ఉద్యోగులు మరియు విద్యార్థుల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోందని, ఈ సమస్యలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఒత్తిడిని నియంత్రించేందుకు అనుసరించాల్సిన మార్గాలను వివరించారు. ధ్యానం, యోగ, ప్రాణాయామం, నిత్య వ్యాయామం చేయడం, సరైన నిద్ర, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఒత్తిడినిగణనీయంగా తగ్గించవచ్చని, సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం, పనిచిత్రాంతికి సమతుల్యం పాటించడం కూడా ఎంతో ముఖ్య మని విభాగాధిపతి డాక్టర్ ఎవిప్రవీన్ కృష్ణ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా మరియు డిజిటల్ పరికరాల అధిక వినియోగం కూడా మానసిక ఒత్తిడికి ప్రధాన కారణమవుతున్నదని, వాటిని వీలైనంత మేరకు తగ్గించుకోవాలని సూచించారు. సానుకూల ఆలోచనలు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో ఎక్కువ సమయం గడపడం, అభిరుచులకు తగిన కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చని ప్రత్యేక మ్యాయు విభాగాధిపతి డాక్టర్ ఎం.భాస్కర్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సమాజంలో ఆరోగ్యకరమైన మరియు సంతోషభరితమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగాం కోఆర్డినేటర్ పీ.శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డాక్టర్ హబీబుల్లాఖాన్‌లు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ శివప్రసాదిరెడ్డిని సత్కరిస్తున్న డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ తదితరులు

03. Awareness on Government Schemes & Online House Tax Payments on 16-02-2026 at Pedapalem, CSE-2



ఆంధ్రప్రభ

ప్రభుత్వ పథకాలపై కేఎల్‌యూ విద్యార్థుల అవగాహన



ప్రజలతో మాట్లాడుతున్న కేఎల్‌యూ విద్యార్థులు

దుగ్గిరాల ఫిబ్రవరి 16 (ఆంధ్రప్రభ).. మండల పరిధిలోని పెదపాలెం గ్రామంలో కేఎల్ యూనివర్సిటీ సిఎస్ఈ-2 ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రత్యేక సర్వే ప్రారంభించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్. నాగమణి తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకం వివరాలు, అర్హత, కావాల్సిన పత్రాలు, దరఖాస్తు విధానం వివరించినట్లు విభాగాధిపతి డాక్టర్ బి. తిరుపతిరెడ్డి తెలిపారు. అధ్యాపకులు బి. జోనాతన్, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్ శిబిరాన్ని పర్యవేక్షించగా డీన్ డాక్టర్ కేఆర్ఎస్. ప్రసాద్, గ్రామ సర్పంచ్ పాటిబండ్లకృష్ణ ప్రసాద్,సెక్రటరీ సాయికృష్ణ సహకారం అందించడంతో పాటు సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను అభినందించారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

పెదపాలెం(దుగ్గిరాల): కేఎల్‌యూ సీఎస్ఈ-2 విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం పెదపాలెంలో సోమవారం ప్రారంభించినట్లు కార్యక్రమ అధికారి డాక్టర్ సీహెచ్ నాగమణి, సమన్వయకర్త డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విద్యార్థులు బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ తిరిగి ప్రజల్లో అవగాహన ఏర్పరిచారు. పథకం పొందాలంటే కావల్సిన అర్హతలు, దరఖాస్తు విధానాన్ని వివరించారు. సర్పంచి పాటిబండ్ల కృష్ణప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు పుతుంబాక సాయికృష్ణ, విభాగాధిపతి తిరుపతిరెడ్డి, అధ్యాపకులు జోనాతన్, సురేష్ ఉన్నారు.

విశాలాంధ్ర

పెదపాలెంలో కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం



విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని పెదపాలెం గ్రామంలో కేఎల్ యూనివర్సిటీ సిఎస్ఈ-2 ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రత్యేక శిబిరం ప్రారంభించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సిహెచ్. నాగమణి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందాలుగా ఏర్పడి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. పథకం వివరాలు, అర్హత, కావాల్సిన పత్రాలు, దరఖాస్తు విధానం వివరించినట్లు విభాగాధిపతి డాక్టర్ బి. తిరుపతిరెడ్డి వివరించారు. అధ్యాపకులు బి. జోనాతన్, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్ శిబిరాన్ని పర్యవేక్షించగా డీన్ డాక్టర్ కేఆర్ఎస్. ప్రసాద్, గ్రామ సర్పంచ్ పి. కృష్ణ ప్రసాద్, కార్యదర్శి సాయి కృష్ణ సహకారం అందించడంతో పాటు సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను అభినందించారు.

17/02/2026 | Guntur | Page : 3
Source : https://epaper.visalaandhra.com/

సాక్షి

పథకాల దరఖాస్తు విధానంపై అవగాహన



తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ సీఎస్ఈ-2 ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ నాగమణి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎన్ఎస్ఎస్ వలంటీర్లు దుగ్గిరాల మండలం పెదపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి వివరించారని తెలిపారు. పథకం వివరాలు, అర్హత, కావాల్సిన పత్రాలు, దరఖాస్తు విధానం తదిర అంశాలను విపులంగా వివరించారని ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, విభాధిపతి డాక్టర్ బి.తిరుపతిరెడ్డిలు పేర్కొన్నారు. అధ్యాపకులు బి.జోనాతన్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ పి.సురేష్ శిబిరాన్ని పర్యవేక్షించారు. డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, గ్రామ సర్పంచ్ పి.కృష్ణప్రసాద్, కార్యదర్శి సాయికృష్ణ సహకారం అందించారు.

17/02/2026 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

04. Awareness on Safe Driving & E-Learning for Students on 17-02-2026 at Pedapalem, CSE-2



05. Training on E-Farming for Farmers & Harmful Effects of Mobile Phones on 18-02-2026 at Pedapalem, CSE-2





ఈనాడు
epaper.eenadu.net

సేంద్రియ సాగుతో ఆరోగ్య పరిరక్షణ

పెదపాలెం(దుగ్గిరాల): సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులతోనే ఆరోగ్య పరిరక్షణ సాధ్యమని కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డాక్టర్ సీహెచ్ నాగమణి అన్నారు. బుధవారం పెదపాలెంలో ఆమె రైతులతో మాట్లాడారు. పోషక విలువలు అధికంగా ఉన్న సామలు, అరికెలు, కొర్రలు వంటి సాగుతో లాభాలు పొందవచ్చన్నారు. సర్పంచి కృష్ణప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు సాయికృష్ణ పాల్గొన్నారు.

Date : 19/02/2026 EditionName : ANDHRA PRADESH(AMARAVATI GUNTUR) PageNo :

06. Free Mega Medical Camp



07. PCODPCOS Awareness & Prevention



08. Campaign on the Harmful Effects of Junk Food on 19-02-2026 at Atmakur, AI&DS





సాక్షి

జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి

మంగళగిరి టౌన్: విద్యార్థులు జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.కోనితిన్ సూచించారు. మంగళగిరి మండలం ఆత్మకూరులో గురువారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా వడ్డెరపాలెంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు జంక్‌ఫుడ్‌పై అనారోగ్య సమస్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ.. జంక్‌ఫుడ్‌లో అధికంగా ఉప్పు, కారం, చక్కెర, నూనె, మసాలా వంటి పదార్థాలు ఉంటాయని, వాటివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. జంక్‌ఫుడ్ తీసుకోవడం వల్ల చిన్న వయస్సులోనే మధుమేహం, ఊబకాయం, రక్తపోటు, అధిక బరువు, ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు వస్తాయని వివరించారు. పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంతిరెడ్డి, విభాగాధిపతి డాక్టర్ వీఎస్‌పీ ప్రభాకర్, సమన్వయకర్త సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు

20/02/2026 | Mangalagiri | Page : 11
Source : https://epaper.sakshi.com/



జంక్ ఫుడ్‌తో అనారోగ్య సమస్యలు

సూర్య ప్రతినిధి, మంగళగిరి
కేవీ నారాయణ

జంక్ ఫుడ్ లో అధికంగా ఉప్పు, కారం, చక్కెర, నూనె, ప్రైదా, మసాలా వంటి పదార్థాలు ఉండటం వలన అనారోగ్య సమస్యలు కొనితెచ్చుకున్నట్లు అవుతుందని యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.కోనితిన్ తెలిపారు. ఏఐ మరియు డీఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆత్మకూరులో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం వడ్డెరపాలెం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు విభాగాధిపతి డాక్టర్ వీఎస్ పి ప్రభాకర్ తెలిపారు. జంక్ ఫుడ్ వలన చిన్న వయసులోనే ఊబకాయం, మధుమేహం, రక్తపోటు గుండె, కళ్ళ, అధిక బరువు, ఫ్యాటీ లివర్, వంటి సమస్యలు వస్తాయని, పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శిబిరానికి పి. సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

09. Painting to Anganwadi School on 22-02-2026 at Atmakur, AI&DS



10. Awareness on the Harmful Effects of Mobile Addiction



11. Awareness on Minor Driving is a Legal Offense on 26-02-2026 at Revendrapadu, CSE-3



ఈనాడు
epaper.eenadu.net

మైనర్లు వాహనం నడపరాదు

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు శిక్షార్హులని కేఎల్‌యూ సీఎస్‌ఈ- 3 ఎన్నెస్సెస్ విద్యార్థులు గురువారం రేవేంద్రపాడులో పలువురికి అవగాహన కల్పించారు. కార్యక్రమ అధికారి ఎన్. విజయ్, డాక్టర్ సెంథిల్ తదితరులు పాల్గొన్నారు.

Date : 27/02/2026 EditionName : ANDHRA PRADESH (AMARAVATI GUNTUR) PageNo :

ఆంధ్రప్రభ

మైనర్లకు వాహనాలిస్తే తలిదండ్రులు శిక్షార్హులు



బైక్ నడుపుతున్న మైనర్‌కి అవగాహన కల్పిస్తున్న కెఎల్‌యు వాలంటీర్లు

దుగ్గిరాల ఫిబ్రవరి 26(ఆంధ్రప్రభ)మైనర్లు వాహనాలు నడపటం చట్టప్రకారం నేరమని,ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు శిక్షార్హులని కెఎల్ యు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవగాహన కల్పించారు.వాహనం నడిపిన మైనర్ లతో పాటు తల్లిదండ్రులని బాధ్యులను చేసి జరిమానాతోపాటు జైలు శిక్షకూడా విధిస్తుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్.విజయ్ వాహనదారులకు సూచించారు. గురువారం రేవేంద్రపాడు గ్రామంలో సీఎస్ఈ-3 ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా వాహనదారులకు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించారు.వాహనాలు నడిపేవారు హెల్మెట్,సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి, అతివేగంగా, స్నేక్ డ్రైవింగ్, స్పీడ్ పోటీలతో, సిగ్నల్ క్రాస్ చేసేలా వాహనాలు నడపరాదని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానాలు భారీగా పెరిగాయని గమనించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని విభాగాధిపతి డాక్టర్ సెంథిల్ వివరించారు. పరిమితికి మించి ప్రయాణికులు, అధిక లోడుతో ప్రయాణించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు, లైసెన్స్ రద్దు, జైలు శిక్ష విధిస్తుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి సూచించారు. కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా వాలంటీర్లను స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తదితరులు అభినందించారు.

27/02/2026 | Guntur | Page : 13
Source : https://epaper.prabhanews.com

విశాలాంధ్ర

మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు శిక్షార్హులు



విశాలాంధ్ర-దుగ్గిరాల : మైనర్లు వాహనాలు నడపటం చట్టప్రకారం నేరమని, అందుకు ప్రభుత్వం తల్లిదండ్రులను బాధ్యులను చేసి జరిమానాతోపాటు జైలు శిక్ష కూడా విధిస్తుందని, లైసెన్స్ పొందిన మేజర్లు డ్రైవింగ్ నేర్చుకుని వాహనాలు నడపాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్.విజయ్ వాహనదారులకు సూచించారు. గురువారం రేవేంద్ర పాడు గ్రామంలో సీఎస్ఈ-3 ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా వాహనదారులకు రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి, అతివేగంగా, స్నేక్ డ్రైవింగ్, స్పీడ్ పోటీలతో, సిగ్నల్స్ పాటించి వాహనాలు నడపరాదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిమానాలు భారీగా పెరిగాయని గమనించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని విభాగాధిపతి డాక్టర్ సెంథిల్ వివరించారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు, లైసెన్స్ రద్దు, జైలు శిక్ష విధిస్తుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి సూచించారు. కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా వాలంటీర్లను స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తదితరులు అభినందించారు.

27/02/2026 | Guntur | Page : 4
Source : https://epaper.visalaandhra.com/

12. Bus Shelter was Cleaned and Painted on 28-02-2026 at Revendrapadu, CSE-3





ఆంధ్రప్రభ

స్వచ్ఛతహి సేవలో కేఎల్‌యూ వాలంటీర్లు

రేవేంద్రపాడు బస్షాండ్‌ను శుభ్రపరచి రంగులు వేస్తున్న విద్యార్థులు

దుగ్గిరాలఫిబ్రవరి28(ఆంధ్రప్రభ)కెఎల్‌యూనివర్శిటీఎన్ఎస్ఎస్,సీఎస్ఈ-3 విభాగం ప్రత్యేక శిబిరంలో భాగంగా రేవేంద్రపాడు బస్సు షెల్టర్ ని శుభ్రపరిచారు.పోస్టర్లు, ప్రకటనలు బూజు తదితరాలను వూడ్చి, నీటితో కడిగి శుభ్రపరిచి ఆకర్షణీయంగా రంగులు వేసి అందంగా తీర్చిదిద్దినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రజలు బస్సుల కోసం వేచివుండే ప్రదేశం పరిశుభ్రంగా సౌకర్యవంతంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వాలంటీర్లు స్వచ్ఛందంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆర్.విజయ్ తెలిపారు. వాలంటీర్లు సమిష్టిగా పనిచేసి పరిసరాలను శుభ్రపరచటంతోపాటు ప్రజలకు సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించినట్లు విభాగాధిపతి డాక్టర్ సెంథిల్ సూచించారు. సమాజ అభివృద్ధిలో యువతపాత్ర ఎంతో ముఖ్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, గ్రామ ప్రజలు అభినందించారు.

01/03/2026 | Guntur | Page : 7
Source : https://epaper.prabhanews.com



బస్‌షెల్టర్‌కు రంగులు

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా కేఎల్‌యూ సీఎస్ఈ-3 విద్యార్థులు శని వారం రేవేంద్రపాడు బస్ షెల్టర్‌కు రంగులు వేశారు. ప్రజలు బస్సుల కోసం వేచి ఉండే ప్రదేశంలో పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశంతో స్వచ్ఛందంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టారని సమన్వయకర్త పి.శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు.



బస్సు షెల్టర్ కి రంగులు వేసిన కెఎల్ యు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు.

దుగ్గిరాల ఫిబ్రవరి 28 మేటి అమరావతి

13. Headmaster Speech at Chair Donation Program – Revendrapadu ZPH School



KLEF NSS EVENTS CONDUCTED

Mar, 2026

01. Awareness on Parthenium Weed Effects and Control



02. Awareness program on government schemes benefiting farmers



03. Cleaning of Government Primary School by Volunteers







04. NSS volunteers are painting the Anganwadi school





ఆంధ్రప్రభ

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

అంగన్‌వాడీ స్కూల్‌కు రంగులు వేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



సాక్షి

అంగన్‌వాడీ స్కూల్‌కు రంగులు

రంగులు వేస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

19/03/2026 | Mangalagiri | Page : 7
Source : https://epaper.sakshi.com/

Mellampudi Anganwadi School after completion of painting



05. Awareness on Beti Bachao Beti Padhao on 13-03-2026 at Verlapalem



06. Traditional Water Body Cleaning on 14-03-2026 at Verlapalem







07. Anganwadi Centre Cleaning on 16-03-2026 at Verlapalem





08. Plantation Program on 17-03-2026 at Verlapalem









ఆంధ్రప్రభ

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

దుగ్గిరాల మార్చి 17(ఆంధ్రప్రభ)పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకుని మొక్కలు నాటటంతోపాటు వాటిని సంరక్షించాలని ఏపీ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎం.సుధాకర్ విద్యార్థులకు సూచించారు. మండలం లోని వీర్లపాలెం గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి గ్రామాభివృద్ధి, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపోవలంటీర్ల సేవలను అభినందించారు. ప్రత్యేక శిబిరం ద్వారా యువతలో సామాజిక బాధ్యత పెరుగుతుందని, విద్యార్థులు

మొక్కలు నాటుతున్న డాక్టర్ సుధాకర్

విద్యతోపాటు సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం నూతక్కి, మెల్లంపూడి గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక శిబిరాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జి.మోహనరావు, డాక్టర్ ఎన్.ప్రవీణ, డాక్టర్ జి.ఆంజనేయులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ పాల్గొన్నారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న వాలం టీర్లను ఆయా విభాగాల అధిపతులు డాక్టర్ టి.పవన్ కుమార్, డాక్టర్ ఎమి.ప్రవీన్ కృష్ణ డాక్టర్ కె.అమరేంద్ర, టీన్ డాక్టర్ కెఇర్ఎస్.ప్రసాద్ అభినందించారు.

18/03/2026 | Guntur | Page : 14
Source : https://epaper.prabhanews.com



సాక్షి

మంగళగిరి, తాడికొండ | బుధవారం, 18, మార్చి, 2026, గుంటూరు | 9

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ సుధాకర్

తాడేపల్లి రూరల్: పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని ఏపీ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎం.సుధాకర్ విద్యార్థులకు సూచించారు. దుగ్గిరాల మండలంలోని వీర్లపాలెం గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రం పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, శుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలలో వలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. ప్రత్యేక శిబిరం ద్వారా యువతలో సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం నూతక్కి, మెల్లంపూడి గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక శిబిరాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జి.మోహనరావు, డాక్టర్ ఎన్.ప్రవీణ, డాక్టర్ జి.ఆంజనేయులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమంలో

మొక్కలు నాటుతున్న డాక్టర్ సుధాకర్, విద్యార్థులు

పాల్గొన్న వలంటీర్లను ఆయా విభాగాల అధిపతులు డాక్టర్ టి.పవన్ కుమార్, డాక్టర్ ఏపీ ప్రవీణ్‌కృష్ణ, డాక్టర్ కె.అమరేంద్ర, టీన్ డాక్టర్ కేఇర్ఎస్ ప్రసాద్‌లు అభినందించారు.

18/03/2026 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/



ఈనాడు
epaper.eenadu.net

సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

వీర్లపాలెం (దుగ్గిరాల), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ పాల్గొనాలని ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి డాక్టర్ సుధాకర్ అన్నారు. కేఎల్‌యూ విద్యార్థులు వీర్లపాలెంలో నిర్వహిస్తున్న శిబిరంలో ఆయన మంగళవారం పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని ఆయన అన్నారు. నూతక్కి, మెల్లెంపూడిలలోనూ విద్యార్థుల సేవల్ని ఆయన పరిశీలించారు. వర్సిటీ ప్రతినిధులు జి. మోహనరావు, పి.శ్రీకాంత్, సురేష్, ఉన్నారు.

మొక్కలు నాటుతున్న సుధాకర్

Date : 18/03/2026 EditionName : ANDHRA PRADESH
(AMARAVATI GUNTUR) PageNo :



ABN
ఆంధ్రజ్యోతి

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● ఎన్ఎస్ఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్

దుగ్గిరాల, మార్చి 17 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎన్ఎస్ఎస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్ తెలిపారు. వీర్లపాలెంలోని అంగన్వాడీకేంద్రం పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని డాక్టర్ సుధాకర్ ప్రారంభించారు. సుధాకర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో వలంటీర్ల సేవలను అభినందించారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక కార్యక్రమాల్లోనూ పాల్గొనాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మోహనరావు, ఎన్.ప్రవీణ, పి.శ్రీకాంత్ రెడ్డి, పి.నురేష్ తదితరులు పాల్గొన్నారు.

18/03/2026 | Guntur District | Page : 9
Source :
https://epaper.andhrajyothy.com

09. Beautification of Anganwadi School through Painting on 18-03-2026





10. Prevent Heatstroke during Summer on 15-03-2026 at Nutakki



సాక్షి

వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి

మంగళగిరి టౌన్: ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయని.. ప్రజలు ఆరోగ్యపరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కేఎల్‌ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్‌ ప్రోగ్రామ్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ ఎన్‌.ప్రవీణ సూచించారు. నూతక్కి గ్రామంలో సోమవారం సీఎస్‌ఐటీ ఎన్‌ఎస్‌ఎస్‌ ప్రత్యేక శిబిరంలో భాగంగా ఎండల నుంచి రక్షణ అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. వృద్ధులు, గర్భిణులు, చిన్నారులకు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని. ఈ సందర్భంగా శీతల పానీయాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఎస్‌ఐటీ విభాగాధిపతి ప్రవీణ్‌ కృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్‌ ప్రోగ్రాం కో ఆర్డినేటర్‌ శ్రీకాంత్‌ రెడ్డి, విద్యార్థులు, వలంటీర్లు పాల్గొన్నారు.

17/03/2026 | Mangalagiri | Page : 3
Source : https://epaper.sakshi.com/

సూర్య
www.suryaa.com

17 Mar 2026 - Page 9

అధిక ఉష్ణోగ్రతల పట్ల ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి

మజ్జిక పంపిణీ చేసిన ఎన్‌ఎస్‌ఎస్‌ వాలంటీర్లు



మంగళగిరి, మేజర్ న్యూస్: ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో ప్రజలు ఆరోగ్యపరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని కెఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.ప్రవీణా సూచించారు. మంగళగిరి మండలంలోని నూతక్కి గ్రామంలో సోమవారం సీఎస్ఐటీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా "ఎండల నుంచి రక్షణ" అంశంపై అవగాహన కార్యక్రమాన్ని వాలంటీర్లు గ్రూపులుగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప ఉదయం 11 నుంచి 4గంటల్లోపు బయటకు తిరగవద్దని, వ్యవసాయ కార్మికులు, వీధి వ్యాపారులు గొడుగు, టోపీ, కండువా ధరించి తరచుగా కొబ్బరి నీరు, మజ్జిక, నిమ్మరసం, పండ్ల రసాలు వంటి ద్రవాలు తీసుకోవాలని సీఎస్ఐటీ విభాగాధిపతి డాక్టర్ ఎవి.ప్రవీన్ కృష్ణ వివరించారు. అనంతరం గ్రామంలోని వీధివ్యాపారులు, ట్రాక్టర్, ఆటో డ్రైవర్లు, వ్యవసాయ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశామని, ఎండల వలన అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తెలియపరిచారు. కార్యక్రమానికి ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, అసోసియేట్ డీన్ డాక్టర్ టి.శాంతిశ్రీ తదితరులు అభినందించారు.

11. Free Medical Camp on at Nutakki





KLEF NSS EVENTS CONDUCTED

Aug, 2025

01. World Nature Conservation Day on 25-07-2025 at Nutakki









ఈనాడు
epaper.eenadu.net

సహజ వనరులను పరిరక్షించుకోవాలి

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సహజవనరుల పరిరక్షణపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈమేరకు మంగళగిరి మండలం నూతక్కిలో కేఎల్‌యూ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ నేతృత్వంలో సీఎస్ఈ, ఏఐడీఎస్, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యాన ప్రపంచ ప్రకృతి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటింటికీ వెళ్లి వనరుల రక్షణపై అవగాహన కల్పించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Date : 26/07/2025 EditionName : ANDHRA PRADESH(AMARAVATI GUNTUR) PageNo :

సాక్షి

ప్రకృతి పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం రావాలి



వనరుల రక్షణపై అవగాహన కల్పిస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

తాడేపల్లి రూరల్: ప్రకృతి మనకు అందించిన సహజ వనరులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని.. అందుకు ప్రజల్లో చైతన్యం రావాలని కేఎల్‌యూ విద్యార్థి విభాగాధికారి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మంగళగిరి మండల పరిధిలోని నూతక్కిలో యూనివర్సిటీ సీఎస్ఈ, ఏఐ అండ్ డీఎస్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వనరుల రక్షణపై అవగాహన కల్పించారు. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే గాలి, నీరు, భూమి, అడవులు, వన్యప్రాణులు, అంధన వనరులు, అనికాలలో కొన్ని వనరులను దుర్వినియోగం చేస్తే పునరుత్పత్తి చేయలేమని వివరించారు. ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటే ప్రకృతి వైపరీత్యాలు సంభవించే ప్రమాదముందని అన్నారు. సీఎస్ఈ, ఏఐ అండ్ డీఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎ.సాంబిత్ అతితన్, డాక్టర్ వీఎస్‌వీ ప్రభాకర్‌లు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లు, ఫీల్డ్ కో ఆర్డినేటర్ పి.సురేష్‌లను యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హనీబాబు ఖాన్ తదితరులు అభినందించారు.

26/07/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

02. Door to Door Campaign on Sanitation on 01-08-2025 at Pedapalem







ఆంధ్రప్రభ

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కేఎల్ యూ విద్యార్థులు

దుగ్గిరాల, ఆగస్టు 1(ఆంధ్రప్రభ) : వర్షాకాలంలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కొండపల్లి ప్రసాద్ ఆదేశాల మేరకు వసతిగృహాల సమీపంలో ఎంఎస్ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వెంకట్రామ్, అసోసియేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుధాకర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని, ఇంటి పరిసరాలు, వీధులు, మురుగు కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

05/08/2025 | Guntur District | Page : 9
Source : https://epaper.andhrajyothy.com

03. Awareness on Thunderbolts to Farmers on 02-08-2025 at Ippatam



ABN ఆంధ్రజ్యోతి

అన్నదాతలకు పొలంలో జాగ్రత్తలపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న కేఎల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు

తాడేపల్లి (వడ్డేశ్వరం), ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): నైరుతి రుతుపవనాల కారణంగా బలమైన ఈదురుగాలులు ఉరుములు, మెరుపులతో పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున వ్యవసాయ భూములో ఉన్న రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కేఎల్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ పి.రత్నప్రసాద్ సూచించారు. శనివారం తాడేపల్లి మండలంలోని ఇప్పటంలో యూనివర్సిటి వ్యవసాయ కళాశాల, బీఏఏఎస్ ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో పిడుగులు పడే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు అవగాహన కల్పించారు. బీఏఏఎస్ విభాగాధిపతి బీ శివనాగయ్య మాట్లాడుతూ పిడుగులు వడే సమయంలో రెండు పాదాల వేళ్ళు మాత్రమే నేలను తాకేలా మోకాళ్లపై వంగి కూర్చుని కళ్లు మూసుకుని చేతులతో చెవులను కవర్ చేసి తల పై పెట్టుకుంటే కొంత రక్షణ పొందవచ్చని తెలిపారు. ప్రోపీనీలు ప్రసాద్, వెంకట్రామ్, రాజశేఖర్ రావు, రిజిస్ట్రార్ కే నుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి ప్రసాద్ సలహా దారు హబీబుల్లా ఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

03/08/2025 | Guntur District | Page : 9

04. Awareness on Safe Digital Transactions on 04-08-2025 at Atmakuru, ECE

ABN ఆంధ్రజ్యోతి

నమ్మకమైన యూపీఐ యాప్‌లు వినియోగించాలి

మంగళగిరి, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): చిరువ్యాపారులు ఆర్థిక లావాదేవీల నిమిత్తం నమ్మకమైన యూపీఐ, బ్యాంకుల అధికారిక యాప్‌లను మాత్రమే వినియోగించాలని కేఎల్ యూనివర్సిటీ వైస్ ప్రిన్సిపాల్ ఎం సుమన్ సూచిం చారు. కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్, ఈనీఈ విభాగాల ఆధ్వర్యంలో వలంటీర్ల బృం దం సోమవారం మంగళగిరి మండలం ఆత్మకూరులో పర్యటించి సురక్షితమైన డిజిటల్ లావాదేవీలపై ప్రజలు, చిరువ్యాపారులకు అవగాహన కల్పించారు. ప్రతి బ్యాంకు అధికారికంగా విడుదల చేసిన యాప్‌లను మాత్రమే ఉపయో గించాలని తెలియజేశారు. కార్యక్రమంలో కేఎల్ వర్సిటీ విద్యార్థి విభాగాధిపతి కేఎల్ ప్రసాద్, క్షేత్రస్థాయి సమన్వయకర్త పీ.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

05/08/2025 | Guntur District | Page : 9
Source : https://epaper.andhrajyothy.com





05. Tobacco Free Youth Campaign on 06-08-2025 at Revendrapadu,



ఆంధ్రప్రభ

పొగాకు ఉత్పత్తుల అనర్థాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

దుగ్గిరాల, ఆగస్టు 6 (ఆంధ్రప్రభ) : పొగాకు ఉత్పత్తుల అనర్థాలపై కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కొంగాలు పొగాకు ఉత్పత్తుల వాడుక నుంచి బయటపడే ఆరోగ్యకరమైన జీవనశైలిని అందరూకలిసారి కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కొండపల్లి ప్రసాద్ సూచించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కేఎల్ యు ఎన్ఎస్ఎస్ విభాగం ఆశయం పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా బుధవారం దుగ్గిరాల మండలంలోని కేసీపురపాడు గ్రామంలో పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాలపై గ్రామప్రజలకు అవగాహన కల్పించడమన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ వంటివి పొగాకు ఉత్పత్తులు కాదని నోరు, గొంతు వంటివి అయినవారు క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలని, గుండె, ఊపిరితిత్తులకు ఆరోగ్యకు చేటు చేస్తుందని ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్.కిరణ్ కుమార్ వివరించారు. పొగాకు వినియోగానికి వ్యసనానికి వ్యతిరేకంగా ఏకోటో రిస్ట్ మెంట్ తీసుకోవడం, మానసిక బలాన్ని పెంచుకోవడం యోగా, ధ్యానం, వ్యాయామం చేయడం, కుటుంబ సభ్యులు మద్దతు తీసుకోవడం వంటి పొగాకు ఉత్పత్తుల వ్యసనం నుంచి బయటపడవచ్చని విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి సలహాలిచ్చారు.

07/08/2025 | Guntur | Page : 10
Source : https://epaper.prabhanews.com

సాక్షి

పొగాకు ఉత్పత్తుల అనర్థాలపై అవగాహన



పొగాకు ఉత్పత్తుల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న వాలంటీర్లు

అమీర్‌పేటలోని కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఎంబీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం దుగ్గిరాల మండలంలోని కేసీపురపాడు గ్రామంలో పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కొండపల్లి ప్రసాద్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. వలంటీర్ల బృందం ఇంటింటా సర్వే నిర్వహించి పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వెంకట్రామ్, కె.రాజశేఖర్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

07/08/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

రైతులకు పొగాకు అనర్థాలపై అవగాహన



దుగ్గిరాల - దుగ్గిరాల : పొగాకు ఉత్పత్తులు వాడటం వలన కలిగే అనర్థాలపై కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అవగాహన కొంగాలు పొగాకు ఉత్పత్తుల వాడుక నుంచి బయటపడే ఆరోగ్యకరమైన జీవనశైలిని అందరూకలిసారి కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కొండపల్లి ప్రసాద్ సూచించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కేఎల్ యు ఎన్ఎస్ఎస్ ఎంబీ విభాగం ఆశయం పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా బుధవారం దుగ్గిరాల మండలంలోని కేసీపురపాడు గ్రామంలో పొగాకు ఉత్పత్తుల వలన కలిగే అనర్థాలపై గ్రామప్రజలకు అవగాహన కల్పించడమన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ వంటివి పొగాకు ఉత్పత్తులు కాదని నోరు, గొంతు వంటివి అయినవారు క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలని, గుండె, ఊపిరితిత్తులకు ఆరోగ్యకు చేటు చేస్తుందని ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్.కిరణ్ కుమార్ వివరించారు. పొగాకు వినియోగానికి వ్యసనానికి వ్యతిరేకంగా ఏకోటో రిస్ట్ మెంట్ తీసుకోవడం, మానసిక బలాన్ని పెంచుకోవడం యోగా, ధ్యానం, వ్యాయామం చేయడం, కుటుంబ సభ్యులు మద్దతు తీసుకోవడం వంటి పొగాకు ఉత్పత్తుల వ్యసనం నుంచి బయటపడవచ్చని విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి సలహాలిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వెంకట్రామ్, కె.రాజశేఖర్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

06. Hepatitis Health Awareness Program on 09-08-2025 at Pedakonduru







విశాలాంధ్ర

కాలేయ వ్యాధులపై అవగాహన అవసరం



విశాలాంధ్ర-దుగ్గిరాల : హెపటైటిస్ (కాలేయం) వ్యాధిపట్ల ప్రజలు అవగాహన కలిగివుండాలని, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కాలేయం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని కెఎల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మశీ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్.సుప్రియ తెలిపారు. మండల పరిధిలోని పెదకొండూరు గ్రామంలో శనివారం యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్, ఫార్మశీ విభాగాల ఆధ్వర్యంలో కాలేయ వ్యాధులపట్ల ఫార్మశీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. హెపటైటిస్ అంటే కాలేయంలో వాపు కలిగించే వ్యాధి అని, ముఖ్యంగా వైరస్ సంక్రమణ, కలుషిత ఆహారం, నీరు, రక్తం, వాడిన సూదులు, టాటులు వేసుకోవటం, టూత్ బ్రష్, అల్ట్రాసౌండ్ స్కాన్, ఫైబ్రో స్కాన్ వంటి పరీక్షల ద్వారా వ్యాధిని గుర్తించవచ్చని, హెపటైటిస్‌లో ఏ,బీ,సీ,డీ,ఈ రకాలు ఉన్నాయని, ఏ,ఈ సాధారణ ఆకస్మిక లక్షణాలతో వచ్చినా ఎక్కువ కాలం ఉండవని, బీ,సీ ప్రారంభంలో లక్షణాలు లేకపోయినా దీర్ఘకాలంలో లివర్ వ్యాధి, లివర్ క్యాన్సర్‌గా దారితీస్తుందని అప్రమత్తంగా ఉండాలని తెలియవరిచారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.నురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. చక్రవర్తి, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

Date: 09/08/2025, Edition: 1000(Guntur), Page: 5
Source : https://epaper.vikasandhra.com/

సాక్షి

కాలేయ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

అచంపట్లరూరల్: అచంపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని చక్లి కొర్లపాడు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో శనివారం ఫార్మసీ విభాగాల ఆధ్వర్యంలో కాలేయ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్.సుప్రియ మాట్లాడుతూ హెపటైటిస్ (కాలేయం) వ్యాధిపట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కాలేయాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కలుషిత ఆహారం, నీరు, రక్తం, వాడిన సూదులు, టాటులు వేసుకోవటం, టూత్ బ్రష్, బ్లేడ్ లు, రక్షణ లేని శారీరక సంబంధం ద్వారా వస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాలు కళ్ళు, చర్మం పసుపు రంగులోకి మారటం, మూత్రం ముదురు రంగులో రావటం, ఆకలి తగ్గటం, అలసట, కడుపు నొప్పి, వాంతులు వంటివి కనిపిస్తాయని తెలిపారు. లివర్ సమస్యలు ఉన్నవారు ఆల్కహాల్ తీసుకోకూడదన్నారు. హెపటైటిస్ ఏ,బీ,సీ,డీ,ఈ రకాలు ఉంటాయని, ఏ,ఈ రకాలు ఎక్కువ కాలం ఉండవని, బీ,సీ రకాలు దీర్ఘకాలంలో లివర్ క్యాన్సర్‌కు దారితీస్తాయని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.నురేష్, వాలంటీర్లు పాల్గొన్నారు.

09/08/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

వార్త

09 Aug 2025 - Page 7

కాలేయ వ్యాధులపట్ల అవగాహన అవసరం



ఎన్ఎస్ఎస్ ఫార్మసీ విభాగాల ఆధ్వర్యంలో కాలేయ వ్యాధుల పట్ల ఫార్మసీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించడమ ఇమ పేర్కొన్నారు.లివర్ ఇన్ఫ్లమేషన్‌కు హెపటైటిస్ ఫార్మజ్.పీసీఆర్ టెస్ట్.తదుపర వరీక్ష ద్వారా వా వ్యాధిని గుర్తించవచ్చని, హెపటైటిస్‌లో ఎ,బి,సి,డి రకాలు ఉన్నాయని,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంతరెడ్డి తదితరులు అభినందించారు.

ఆంధ్రప్రభ

కాలేయ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన



పెదకొండూరులో అవగాహన కల్పిస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

దుగ్గిరాల, ఆగస్టు 9, (ఆంధ్రప్రభ) : కాలేయ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహనతో, కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని కెఎల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మశీ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్.సుప్రియ తెలిపారు. శనివారం దుగ్గిరాల మండల పరిధిలోని పెదకొండూరు గ్రామంలోయూనివర్సిటీ ఎన్ఎస్ఎస్, ఫార్మశీ విభాగాల ఆధ్వర్యంలో కాలేయ వ్యాధులపట్ల ఫార్మశీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. హెపటైటిస్ అంటే కాలేయంలో వాపు కలిగించే వ్యాధి వైరస్ సంక్రమణకి కారణాలు వ్యాధి లక్షణాలని వివరించి,వ్యాధిని గుర్తించడానికి ఏఏ పరీక్షలు నిర్వహించాలో తెలిపారు. హెపటైటిస్ లో ఏ,బీ,సీ,డీ,ఈ రకాలు ఉన్నాయని, ఏ,ఈ సాధారణ ఆకస్మిక లక్షణాలతో వచ్చినా ఎక్కువ కాలం ఉండవని, బీ,సీ ప్రారంభంలో లక్షణాలు లేక పోయినా దీర్ఘకాలంలో లివర్ వ్యాధి, లివర్ క్యాన్సర్ గా దారితీస్తుందని అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.నురేష్, వాలంటీర్లను యూని వర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. చక్రవర్తి, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి అభినందించారు.

09/08/2025 | Guntur | Page : 10
Source : https://epaper.prabhanews.com

ABN ఆంధ్రజ్యోతి

కలుషిత నీరు, ఆహారంతో హెపటైటిస్ వ్యాప్తి

దుగ్గిరాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కలుషిత నీరు, ఆహారం ద్వారా హెపటైటిస్ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతుందని, కెఎల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ అన్నారు. కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, మండలంలోని పెదకొండూరు గ్రామంలో ప్రజలకు ఇంటింటికీ తిరిగి హెపటైటిస్ పట్ల అవగాహన కల్పించారు. డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ, కాలేయంలో వాపు కలిగించే హెపటైటిస్, వాడిన సూదులు, బ్లేడ్లు, టాటూలు వేసుకోవడం, వైరస్ సంక్రమణం ద్వారా వస్తుందన్నారు. కళ్లు, చర్మం పసుపురంగులోకి మారడం, ఆకలి తగ్గడం, అలసట, కడుపునొప్పి, వాంతులు, మూత్రం ముదురు పసుపురంగులో రావడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్ఎన్ ప్రసాద్, కో-ఆర్డినేటర్ పి.నురేష్, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

09/08/2025 | Guntur District | Page : 9
Source : https://epaper.andhrajyothy.com

07. Blood Donation Camp on 03-08-2025 at KLEF



08. Independence Day Celebrations on 15-08-2025 at KLEF



09. Go Green with Eco-Friendly Ganesh on 19-08-2025 at Nutakki



సాక్షి

మట్టి గణపతిని పూజించి కాలుష్యాన్ని నివారించాలి

నూతక్కిలో ప్రజలకు అవగాహన కల్పించిన కేఎల్‌యూ విద్యార్థులు



నూతక్కి(మంగళగిరి): వినాయక చవితికి మట్టి గణపతి ప్రతిమలను పూజించి కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడాలని కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని నూతక్కి గ్రామంలో మంగళవారం వర్సిటీ విద్యార్థులు ఇంటింటికీ తిరిగి పర్యావరణాన్ని ఎలా కాపాడాలి, కాలుష్య నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. మట్టి వినాయకులను పూజించి ఇంటి తోటలో లేదా కుండీలలో నిమజ్జనం చేయడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

20/08/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

10. Modern Farming Techniques to Farmers on 20-08-25 at Chinavadlapudi





సాక్షి

వర్షాల నుంచి పంటలను కాపాడుకోవాలి

రైతులకు అవగాహన కల్పించిన కేఎల్‌యూ విద్యార్థులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

పెదవడ్లపూడి(మంగళగిరి): వర్షాల నుంచి పంటలను కాపాడుకోవాల్సిన ఆవసరం ఉందని కేఎల్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ కె.వినీల, డాక్టర్ ఎస్.ప్రవీణ్‌లు తెలిపారు. బుధవారం మండలంలోని పెదవడ్లపూడి, చినవడ్లపూడి గ్రామాలలో అకాల వర్షాలకు పంటలను ఎలా కాపాడుకోవాలనే అంశంపై పొలాల్లో రైతులకు అవగాహన కల్పించారు. వర్షాలకు పంటలలో చేరిన నీటిని వెంటనే బయటకు పంపేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పసువుల ఎరువుతో భూసారం పెంచుకోవాలని, పంద్లు, పూల తోటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలను వినియోగించుకుని లాభాలు పొందవచ్చన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలను పంట పొలాల్లో నీటిని సాధ్యమైనంత వరకు బయటకు పంపి ఎరువులు, పురుగుల మందులు వాడుకుని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రీల్డు కో ఆర్డినేటర్ పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

21/08/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

వర్షాకాలంలో పంటల సంరక్షణపై అవగాహన



విద్యార్థులకు సాగులో అనుభవాలను వివరిస్తున్న రైతులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కారణంగా రైతులు తమ పంటలను ఏవిధంగా సంరక్షించుకోవాలనే అంశంపై వ్యవసాయ నిపుణులు బుధవారం మంగళగిరి మండలం పెదవడ్లపూడిలో రైతులకు అవగాహన కల్పించారు. కేఎల్‌యూ వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ వినీల, డాక్టర్ ప్రవీణ్, వ్యవసాయ విద్యార్థులు సంయుక్తంగా వ్యవసాయ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయంలో తమ అనుభవాలను విద్యార్థులకు వివరించగా ప్రొఫెసర్లు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు.

Date : 21/08/2025 EditionName : ANDHRA PRADESH(AMARAVATI GUNTUR) PageNo :

11. Awareness on Environmental Hygiene on 22-08-2025 at Chirravuru







సాక్షి

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



23/08/2025 | Mangalagiri | Page : 11
Source : https://epaper.sakshi.com/

వార్త

23 Aug 2025 - Page 8

పరిసరాల శుభ్రత ప్రజలందరి బాధ్యత



ప్రజాశక్తి

పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత

ప్రజాశక్తి – తాడేపల్లి రూరల్

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉంటుందని, తద్వారా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్ ప్రజలకు సూచించారు. శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏఐ & డీఎస్ మరియు సీఎస్సీ–2 విభాగాల వాలంటీర్లు ఇంటింటికి తిరిగి చెత్తను డ్రైనేజీలు, రోడ్లపై వేయకుండా చెత్త రిక్షాలో వేసి ఇళ్ళను, వర్షపు నీటిని, మరుగు నీటిని పరిసరాలలో నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించినట్లు ఏఐ,డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వివిఎస్ వి.ప్రభాకర్ తెలియపరిచారు.

Date: 2025-08-23, Edition:Guntur, Pg.No: 7
Source: https://epaper.prajasakti.com

ఆంధ్రప్రభ

పరిసరాల శుభ్రత ప్రజలందరి బాధ్యత

తాడేపల్లి, ఆగస్టు 22 (ఆంధ్రప్రభ): ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై వుంటుందని, తద్వారా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చునని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ ప్రజలకు సూచించారు. శుక్రవారం తాడేపల్లి మండలంలోని చిర్రావూరు గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏఐ,డీఎస్ మరియు సీఎస్సీ-2 విభాగాల వాలంటీర్లు ఇంటింటికి తిరిగి చెత్తను డ్రైనేజీలు, రోడ్లపై వేయకుండా చెత్త రిక్షాలో వేసి ఇళ్ళను, వర్షపు నీటిని, మరుగు నీటిని పరిసరాలలో నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించినట్లు ఏఐ,డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వివిఎస్ వి.ప్రభాకర్ తెలియ పరిచారు. కాలువల్లో మురుగు పేరుకుపోవటం వలన, ఖాళీ కొబ్బరి బోండాలు, టైర్లు, వాడని నీటి తొట్టెలు వంటి ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి జ్వరాలు ప్రబలటానికి అస్కారం ఉంటుందని సీఎస్సీ-2 విభాగాధిపతి డాక్టర్ ఎ.సెంథిల్ అతితన్ వివరించారు. దోమ తెరలను వాడాలని, శుభ్రమైన ఆహారాన్ని భుజించాలని, మూడు రోజులకు మించి జ్వరం వుంటే వైద్యులను సంప్రదించాలని అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ డాక్టర్ హబీబుల్లా, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.



తొట్లలో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపుతున్న కేఎల్‌యూ ప్రతినిధులు

23/08/2025 | Guntur | Page : 14
Source : https://epaper.prabhanews.com

12. Empowering Communities through Financial Literacy



సాక్షి

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వడ్డేశ్వరం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్సిటీ మేనేజ్‌మెంట్ అండ్ హ్యూమానిటీస్ డీన్ డాక్టర్ కిషోర్‌బాబు మాట్లాడుతూ యూనివర్సిటీ ఎంబీఏ ఎన్ఎస్ఎస్ విభాగం, ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్, ఎస్‌బీఐ కేఎల్‌యూ బ్రాంచ్ ఆధ్వర్యంలో స్వయం సహాయక, పొదుపు సంఘాలు, ద్వాక్రా గ్రూపు సభ్యులు, చిరు వ్యాపారులు, గ్రామస్తులకు ఆర్థిక సాక్షరతపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.రమేష్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థిక సాక్షరత సాధిస్తేనే స్వయం అభివృద్ధి చెందుతుందని, పొదుపు అలవాట్లను పెంపొందించుకుని బ్యాంకింగ్ సౌకర్యాలను వినియోగించటం, రుణాల ద్వారా వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవటం, భవిష్యత్ భద్రత కోసం బీమా పథకాలను ఎంచుకోవటం వంటి అవశాలపై అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ చైతన్య బైనీ మాట్లాడుతూ సురక్షితమైన డిజిటల్ లావాదేవీలు, బ్యాంక్ ఖాతాలు, పొదుపు, రుణాలు, బీమా, డిజిటల్ బ్యాంకింగ్ ప్రాముఖ్యతను వివరించారు. ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ చైర్మన్ మేఘనారెడ్డి కొల్లి అవగాహన కల్పిస్తున్న ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మేఘనారెడ్డి



మేఘనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీలు, ఆర్థిక సేవలు, హక్కులు, పొదుపులు, క్రమంగా డిపాజిట్లు చేయడం, బ్యాంక్ ఖాతాలు ప్రారంభం, రైతులు, చిరు వ్యాపారుల కోసం రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ మోసాలతో అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర కుమార్, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కేవీవీ రాజు, గ్రామస్తులు, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం జోజప్ప, ఫీల్డ్ కో-ఆర్డినేటర్ పి.సురేష్, స్వయం, పొదుపు సంఘాల సభ్యులు, వ్యాపారస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

ఆర్థిక సాక్షరతే శక్తివంతమైన సమాజానికి మూలం

● వడ్డేశ్వరంలో పొదుపు సంఘాలకు బ్యాంకింగ్ సేవలపై శిక్షణ

తాడేపల్లి (వడ్డేశ్వరం), ఆగస్టు 23 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక సాక్షరతే శక్తివంతమైన సమాజానికి మూలమని కేఎల్ యూనివర్సిటి డీన్ ఎం కిషోర్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్లో యూనివర్సిటిలో ఎంబీఏ ఎన్ఎస్ఎస్ విభాగం, ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్, ఎస్‌బీఐ కేఎల్‌యూ బ్రాంచ్ ఆధ్వర్యంలో పొదుపు సంఘాలు, స్వయం సహాయక ద్వాక్రా గ్రూపు సభ్యులు, చిరువ్యాపారులు గ్రామస్థులకు ఆర్థిక సాక్షరత బ్యాంకింగ్ సేవలపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్‌యూ మేనేజ్‌మెంట్ అండ్ హ్యూమనిటీస్ డీన్ కిషోర్‌బాబు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్థిక అక్షరాస్యత సాధిస్తేనే స్వయం అభివృద్ధి చెందుతుందని పొదుపు అలవాట్లు పెంపొందించుకుని బ్యాంకింగ్ సౌకర్యాలను వినియోగించడం, రుణాల ద్వారా వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడం, భవిష్యత్తు భద్రత కోసం బీమా పథకాలను ఎంచుకోవడం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ చైతన్య బైని మాట్లాడుతూ సురక్షితమైన డిజిటల్ లావాదేవీలు, బ్యాంకు ఖాతాలు పొదుపు రుణాలు డిజిటల్ బ్యాంకింగ్ ప్రాముఖ్యతను ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ చైర్మన్ కొల్లి మేఘనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీలు ఆర్థిక సేవలు, హక్కులు పొదుపు క్రమంగా డిపాజిట్లు చేయడం బ్యాంకు ఖాతాలు ప్రారంభించడం, రైతులు చిరువ్యాపారుల కోసం రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి ఎస్ రమేష్‌బాబు, ఎంబీఏ ప్రొఫెసర్ వెంకటేశ్వర కుమార్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ కేఆర్ఎస్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్‌రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం, కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఆర్థిక సాక్షరతే శక్తివంతమైన సమాజానికి మూలం



విశాలాంధ్ర - తాడేపల్లి : ప్రతి కుటుంబం ఆర్థిక సాక్షరత సాధిస్తేనే స్వయం అభివృద్ధి చెందుతుందని, పొదుపు అలవాట్లు పెంపొందించుకుని బ్యాంకింగ్ సౌకర్యాలను వినియోగించటం, రుణాల ద్వారా వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవటం, భవిష్యత్ భద్రత కోసం బీమా పథకాలను ఎంచుకోవటం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని కేఎల్ యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ అండ్ హ్యూమానిటీస్ డీన్ డాక్టర్ కిషోర్ బాబు సూచించారు. శనివారం మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో యూనివర్సిటీ ఎంబీఏ ఎన్ఎస్ఎస్ విభాగం ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్, ఎస్బీఐ కేఎల్‌యూ బ్రాంచ్ ఆధ్వర్యంలో స్వయం సహాయక, పొదుపు సంఘాలు, ద్వాక్రా గ్రూపు సభ్యులు, చిరు వ్యాపారులు, గ్రామస్తులకు ఆర్థిక సాక్షరతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.రమేష్ బాబు తెలిపారు. సురక్షితమైన డిజిటల్ లావాదేవీలు, బ్యాంక్ ఖాతాలు, పొదుపు, రుణాలు, బీమా, డిజిటల్ బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ చైతన్య బైనీ వివరించారు. ప్రభుత్వ రాయితీలు, ఆర్థిక సేవలు, హక్కులు, పొదుపులు, క్రమంగా డిపాజిట్లు చేయటం, బ్యాంక్ ఖాతాలు ప్రారంభం, రైతులు, చిరు వ్యాపారుల కోసం రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలని ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ చైర్మన్ మేఘనారెడ్డి కొల్లి అవగాహన కల్పించడం వలన ఆర్థిక చైతన్యం పెరిగి గ్రామ స్థాయిలో బ్యాంకింగ్ సేవలు, పొదుపులు, రుణాలు వంటివి తెలుసుకోగలుగుతారని ఎంబీఏ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వరకుమార్ తెలియపరిచారు. కార్యక్రమంలో స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కేవీవీ రాజు, గ్రామ పెద్దలు కత్తిక మల్లిఖార్జునరావు, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం జోజప్ప, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

ఆర్థిక సాక్షరతే శక్తివంతమైన సమాజానికి మూలం



పొదుపు సంఘాలకు శిక్షణ ఇస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రతి కుటుంబం ఆర్థిక సాక్షరత సాధిస్తేనే స్వయం అభివృద్ధి చెందుతుందని, పొదుపు అలవాట్లు పెంపొందించుకుని బ్యాంకింగ్ సౌకర్యాలను వినియోగించటం, రుణాల ద్వారా వ్యాపారాలను వృద్ధి చేసుకోవటం, భవిష్యత్ భద్రత కోసం బీమా పథకాలను ఎంచుకోవటం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలని కెఎల్ యూనివర్సిటీ మేనేజ్మెంట్ అండ్ హ్యూమానిటీస్ డీన్ డాక్టర్ కిషోర్ బాబు సూచించారు. శనివారం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో యూనివర్సిటీ ఎంబీఏ ఎన్ఎస్ఎస్ విభాగం, ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్, ఎస్బీఐ కెఎల్యూ బ్రాంచి ఆధ్వర్యంలో స్వయం సహాయక, పొదుపు సంఘాలు, ద్వాక్రా గ్రూపు సభ్యులు, చిరు వ్యాపారులు, గ్రామస్తులకు ఆర్థిక సాక్షరతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.రమేష్ బాబు చెప్పారు. సురక్షితమైన డిజిటల్ లావాదేవీలు, బ్యాంక్ ఖాతాలు, పొదుపు, రుణాలు, బీమా, డిజిటల్ బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ చైతన్య బైనీ వివరించారు. ప్రభుత్వ రాయితీలు, ఆర్థిక సేవలు, హక్కులు, పొదుపులు, క్రమంగా డిపాజిట్లు చేయటం, బ్యాంక్ ఖాతాలు ప్రారంభం, రైతులు, చిరు వ్యాపారుల కోసం రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలని ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ చైర్మన్ మేఘనారెడ్డి కొల్లి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంబీఏ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వరకుమార్, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కెవివి.రాజు, గ్రామ పెద్దలు కత్తిక మల్లిఖార్జునరావు, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం జోజప్ప, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, స్వయం, పొదుపు సంఘాల సభ్యులు, వ్యాపారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

ఆర్థిక సాక్షరతే శక్తివంతమైన సమాజానికి మూలం



అవగాహన కల్పిస్తున్న కేఎల్‌యూ ఆచార్యులు

తాడేపల్లి, ఆగస్ట్ 23 (ఆంధ్రప్రభ)ప్రతి కుటుంబం ఆర్థిక సాక్షరత సాధిస్తేనే స్వయం అభివృద్ధి చెందుతుందని, పొదుపు అలవాట్లు పెంపొందించుకుని బ్యాంకింగ్ సౌకర్యాలను వినియోగించటం, రుణాల ద్వారా వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవటం, భవిష్యత్ భద్రత కోసం బీమా పథకాలను ఎంచుకోవటం వంటి అంశాలపై అవగాహన పెంచుకోవాలనిఐఎల్ యూనివర్సిటీ మేనేజ్మెంట్ అండ్ హ్యూమానిటీస్ డీన్ డాక్టర్ కిషోర్ బాబు సూచించారు. శనివారం మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో యూనివర్సిటీ ఎంబీఏ ఎన్ఎస్ఎస్ విభాగం మరియు ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్, ఎస్బీఐ కెఎల్ యు బ్రాంచి ఆధ్వర్యంలో స్వయం సహాయక, పొదుపు సంఘాలు, ద్వాక్రా గ్రూపు సభ్యులు, చిరు వ్యాపారులు, గ్రామస్తులకు ఆర్థిక సాక్షరతపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.రమేష్ బాబు తెలిపారు. సురక్షితమైన డిజిటల్ లావాదేవీలు, బ్యాంక్ ఖాతాలు, పొదుపు, రుణాలు, బీమా, డిజిటల్ బ్యాంకింగ్ ప్రాముఖ్యతపై ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ చైతన్య బైనీ వివరించారు. ప్రభుత్వ రాయితీలు, ఆర్థిక సేవలు, హక్కులు, పొదుపులు, క్రమంగా డిపాజిట్లు చేయటం, బ్యాంక్ ఖాతాలు ప్రారంభం, రైతులు, చిరు వ్యాపారుల కోసం రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్, సైబర్ మోసాలపై అవగాహన పెంచుకోవాలని ఎంఆర్ ఫ్యూచర్ ఫౌండేషన్ చైర్మన్ మేఘనారెడ్డి కొల్లి అవగాహన కల్పించారు. గ్రామస్తులు ఆర్థికంగా శక్తివంతులు కావటం వలన ఆర్థిక చైతన్యం పెరిగి గ్రామ స్థాయిలో బ్యాంకింగ్ సేవలు, పొదుపులు, రుణాల వంటివి తెలుసుకోగలుగుతారని ఎంబీఏ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర కుమార్ తెలియపరిచారు. కార్యక్రమంలో స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కెవివి.రాజు, గ్రామ పెద్దలు కత్తిక మల్లిఖార్జునరావు, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం జోజప్ప, ఫీల్డ్‌కోఆర్డినేటర్ పి.సురేష్, స్వయం, పొదుపు సంఘాల సభ్యులు, వ్యాపారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

13. Educating Girls on Good Touch & Bad Touch



పిల్లలకు మంచి చెడు స్పర్శలు గురించి అవగాహన కల్పించాలి

మంగళగిరి, సూర్య ప్రతినిధి: తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలని,అప్పుడే వారు బయటకు చెప్పుకోలేని విషయాలను వారితో పంచుకుంటారని తద్వారా పిల్లలపట్ల లైంగికపరమైన ఇబ్బందులు ఉన్నాయేమో తెలుసుకోవచ్చునని కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, సీఎస్ఈ-3 విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్.నాగమణి బాలికలకు సూచించారు. సోమవారం మంగళగిరి మండలంలోని పెదవడ్లపూడి గ్రామంలోగల నాగార్జున హైస్కూల్ లో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పిల్లలకు మంచి చెడు స్పర్శల గురించి అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. ఇంట్లో లేదా బయట ఎక్కడైనా ఎవరైనా బాలికలపట్ల చెడు స్పర్శ చేసినట్లయితే వెంటనే తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని తెలియపరచాలన్నారు. చిన్నారుల మీద లైంగిక దాడులకు పాల్పడితే పోక్సొ యాక్ట్ వంటి కఠినమైన చట్టాలు ఉన్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని, బాధితులకు ఆ చట్టం అన్ని విధాల రక్షణ కల్పిస్తుందని అవగాహన కల్పించారు. అనంతరం ఎన్ఎస్-ఎస్ గాల్ వాలంటీర్లు బాలికలతో స్నేహపూర్వకంగా మాట్లాడి ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారేమోనని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, ఫోటోలు ఇతరులతో పంచుకోకూడదని, వాటిని మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడే ప్రమాదం ఉంటుందన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తుండాలి, స్మార్ట్ ఫోన్ ఉపయోగిస్తున్నట్లయితే ఎలా వాడుతున్నారు, ఏం చూస్తున్నారని చూస్తుండాలన్నారు. అనంతరం బాలికలకు ఆరోగ్యం, వ్యక్తిగత శుభ్రత



గురించి తెలియపరిచారు. తదనంతరం ఎస్ సీసీ లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ వి.మోనిక ఆధ్వర్యంలో క్యాడెట్లు బాలికల ఆత్మరక్షణకు కరాటేలోని పలురకాల పద్ధతులను ప్రదర్శించి ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ విసి జి. పార్థసారథి వర్మ, ప్రొవిసీలు డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖర్ రావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, సీఎస్ఈ-3 విభాగాధిపతి డాక్టర్ డాక్టర్ ఎ.సెంథిల్ అథితన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, నాగార్జున హైస్కూల్ ఛైర్మన్ జె.రాఘవయ్య, ప్రిన్సిపాల్ వి.మాధవి, తదితరులు అభినందించారు.

సాక్షి

పిల్లలకు మంచి చెడు స్పర్శలపై అవగాహన



పెదవడ్లపూడి(మంగళగిరి): పిల్లలకు మంచి, చెడు స్పర్శలపై చిన్నతనం నుంచే అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లితండ్రులపై ఉందని కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం ప్రొఫెసర్ బి.నాగమణి తెలిపారు. ఎంటీఎంసీ పరిధిలోని పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం కేఎల్యూ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ తల్లితండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలని, అప్పుడే బయటకు చెప్పుకోలేని విషయాలను పంచుకుంటారన్నారు. తద్వారా పిల్లల పట్ల లైంగికపరమైన ఇబ్బందులు ఉన్నాయో తల్లితండ్రులకు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇంట్లో లేదా బయట ఎవరైనా బాలికల పట్ల చెడు స్పర్శ చేసినట్లయితే వెంటనే తల్లితండ్రులకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాకు దూరంగా ఉండడంతో పాటు ఫొటోలు ఎవరితోను పంచుకోకూడదన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లితండ్రులు గమనిస్తుండాలని, స్మార్ట్‌ఫోన్‌ను ఎలా వాడుతున్నారు, ఏమి చూస్తున్నారనే దానిపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ వి.మానిక, కో ఆర్డినేటర్ పి.సురేష్; వీసీ పి.పార్థసారధి వర్మ, ప్రొవీసీలు డాక్టర్లు ఏవీఎస్ ప్రసాద్, ఎన్ వెంకట్రామ్, రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

26/08/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

14. National Women Equality Day on 30-08-2025 at Vaddeswaram





ఆంధ్రప్రభ

సమాన అవకాశాలే మహిళా ప్రగతికి మార్గం

వడ్డేశ్వరంలో ర్యాలీ, మానవహారం

తాడేపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రప్రభ) : మహిళలకు పురుషుల మాదిరిగానే అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, హక్కులు, గౌరవం కల్పించితోడ్పాటునందించినప్పుడే వారి అభ్యున్నతికి, నిజమైన ప్రగతికి మార్గం ఏర్పడుతుందని కెఎల్ యూనివర్శిటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ సూచించారు. శనివారం మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్, ఉమెన్ డెవలప్ మెంట్ సెల్ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో మహిళా సమానత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పురవీధులలో ర్యాలీ నిర్వహించి మనీదు సెంటర్ లో మానవహారంగా ఏర్పడి సంఘీభావం తెలియచేసినట్లు ఆయన పేర్కొన్నారు. మహిళాసమానత్వం కేవలం నినాదంకాదని, సమాజ ప్రగతికిపునాదని, సమానత్వం ఉన్నచోటే న్యాయం, సమాన హక్కులు, శాంతి, అభివృద్ధి సాధ్యమవుతాయని, సామాజిక ప్రగతిలో మహిళల పాత్ర అత్యంత ముఖ్యమైనదని, మహిళల విద్య, ఉపాధి, నాయకత్వం, నిర్ణయాధి కారంలో భాగస్వామ్యం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఉమెన్ డెవలప్ మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూతుమర్య అవగాహన కల్పించారు. నేటి యువతలో లింగ సమానత్వంపై పైతన్యం పెంపొందించటం, సమాజంలో వివక్షలేకుండా సమాన హక్కులు కల్పించటానికి, విద్యార్థులు సమానత్వంపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేసి మహిళలపై వివక్షను నిర్మూలించేందుకు తమ కృషి చేస్తామని ప్రమాణం చేసినట్లు డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆర్ట్స్ విభాగాధిపతి



ర్యాలీలో పాల్గొన్న కేఎల్ యూనివర్సిటీ ప్రతినిధులు, విద్యార్థులు

డాక్టర్ పీసీహెచ్.నాగయ్యపేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు తదితరులు అభినందించారు.

31/08/2025 | Guntur | Page : 11
Source : https://epaper.prabhanews.com

KLEF NSS EVENTS CONDUCTED

Sep, 2025

01. Awareness on Social Media Cyber Crimes on 09-09-2025 at Tummapudi







సాక్షి

సామాజిక మాధ్యమాలపై అవగాహన

తాడేపల్లి రూరల్: పద్ధెన్నర కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల మంగళవారం దుగ్గిరాల మండల పరిధిలోని తుమ్మపూడి గ్రామంలో సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్ల ఎలాంటి నేరాలను పాల్పడుతున్నారో వివరిస్తూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీఏ విభాగం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.ఉషారాణి, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల్లో యూజర్లు డీపీగా తమ ఫొటోలను పెట్టుకోవడం వల్ల సైబర్ నేరగాళ్లు వాటితో డబ్బు కోసం బెదిరింపులకు, లైంగిక వేధింపులకు పాల్పడవచ్చని వివరించారు. మహిళలకు అత్యవసర సహాయం కోసం 181కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ప్రొఫెసర్ డాక్టర్ డీ.సురేంద్ర వివరించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి అభినందించారు.

10/09/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

సామాజిక మాధ్యమాల్లో డీపీగా ఫోటోలు పెట్టవద్దు

కెఎల్ యు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవగాహన కార్యక్రమం

మంగళగిరి, మార్చ ప్రతినిధి: వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్ స్ట్రాగామ్, ఫేస్ బుక్, ట్విట్టర్, స్నాప్ చాట్ వంటి సామాజిక మాధ్యమాలలో యూజర్లు డీపీగా తమ ఫోటోలను పెట్టుకోవడం వలన సైబర్ నేరగాళ్ల వాటితో డబ్బు కోసం బెదిరింపులు, లైంగిక వేధింపులకు పాల్పడవచ్చని కెఎల్ యూనివర్సిటీ ఎంసీఏ విభాగం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి. ఉషారాణి సూచించారు. మంగళవారం దుగ్గిరాల మండలంలోని తుమ్మపూడి గ్రామంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎంసీఏ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్న నేరాలను వివరించారు.డీపీగా పెట్టుకున్న ఫోటోలను మార్ఫింగ్ చేసి లైంగిక వేధింపులు, డబ్బు కోసం బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్. కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపులకు, వేధింపులకు ఎవరైనా గురైతే భయపడకుండా తల్లిదండ్రుల సహాయంతో సమీపంలోని పోలీస్ స్టేషన్లో లేదా ఆన్లైన్ ద్వారా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి మరియు మహిళలకు అత్యవసర సహాయం కోసం 181కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.



సామాజిక మాధ్యమాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులకు సామాజిక మాధ్యమాల ఖాతా వివరాలు తెలియపరచవద్దని, అమ్మాయిలు అబ్బాయిలతో ఫోటోలు దిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, అబ్బాయిలు వాటిని దుర్వినియోగపరిచే ప్రమాదం లేకపోలేదని ఎంసీఏ ప్రొఫెసర్ డాక్టర్ డి. సురేంద్ర వివరించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

ABN ఆంధ్రజ్యోతి

సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దు

దుగ్గిరాల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దని కేఎల్‌యూనివర్సిటీ జాతీయ సేవా సంస్థ వలంటీర్లు తుమ్మపూడిలో ఇంటింటికీ తిరిగి సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు. పోస్టులో పడ్డే తెలియని వెబ్‌సైట్లను క్లిక్ చేయవద్దని, యువతులు డీపీలో తమ ఫోటోలకు బదులుగా నీనరీలు, ఇతర చిహ్నాలను పెట్టుకోవాలని సూచించారు. ఎంసీఏ ప్రొఫెసర్ డాక్టర్ డీ. సురేంద్ర, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ పీ. సురేష్, వలంటీర్లు పాల్గొన్నారు.

10/09/2025 | Guntur District | Page : 11
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

సామాజిక మాధ్యమాల్లో అప్రమత్తత అవసరం

దుగ్గిరాల, సెప్టెంబర్ 9, (ఆంధ్రప్రభ)

సామాజిక మధ్యమాల్లో డీపీగా ఫోటోలు పెట్టవద్దని కెఎల్ యు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ప్రజలకు అవగాహన కల్పించారు.వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్ స్ట్రాగ్రామ్, ఫేస్ బుక్, ట్విట్టర్, స్నాప్ చాట్ వంటి సామాజిక మాధ్యమాల లో యూజర్లు డీపీగా తమ ఫోటోలను పెట్టుకోవడం వలన సైబర్ నేరగాళ్లు వాటితో డబ్బు కోసం బెదిరింపులు, లైంగిక వేధింపులకు పాల్పడవచ్చని కెఎల్ యూనివర్సిటీ ఎంసీఏ విభాగం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి. ఉషారాణి సూచించారు. మంగళవారం దుగ్గిరాల మండలంలోని తుమ్మపూడి గ్రామంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎంసీఏ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్న నేరాలని వివరించారు.డీపీగా పెట్టుకున్న ఫోటోలను మార్ఫింగ్ చేసి లైంగిక వేధింపులు, డబ్బు కోసం బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్. కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపులకు, వేధింపులకు ఎదురైతే సమీపంలోని పోలీస్ స్టేషన్లో లేదా ఆన్లైన్ ద్వారా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి, అదేవిధంగా మహిళలకు అత్యవసర సహాయం కోసం 181కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని వివరించారు.సామాజిక మాధ్యమాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులకు సామాజిక మాధ్యమాల ఖాతా వివరాలు తెలియపరచవద్దని ఎంసీఏ ప్రొఫెసర్ డాక్టర్ డి. సురేంద్ర వివరించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్,వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్,సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.



అవగాహన కల్పిస్తున్న కెఎల్ యు ఎన్ఎస్ఎస్ వాలంటీర్

10/09/2025 | Guntur | Page : 15
Source : https://epaper.prabhanews.com

వార్త

10 Sep 2025 - Page 7

సామాజిక మాధ్యమాల్లో డిపిగా ఫోటోలు పెట్టవద్దు

తాడేపల్లి,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త : వాట్సాప్,టెలిగ్రామ్,ఇన్‌స్టాగ్రామ్,ఫేస్‌బుక్,ట్విట్టర్,స్నాప్ చాట్ వంటి సామాజిక మాధ్యమాల్లో యూజర్లు డిపిగా తమ ఫోటోలను పెట్టుకొవడం వలన సైబర్ నేరగాళ్ళు వాటితో డబ్బు కోసం బెదిరింపులు,లైంగిక వేధింపులకు పాల్పడవచ్చని కెఎల్‌యు ఎంసీఏ విభాగం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి.ఉషారాణి సూచించారు. మంగళవారం దుగ్గిరాల మండలంలోని తుమ్మపూడి గ్రామంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎంసీఏ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్ళు ఎలాంటి నేరాలకు పాల్పడుతున్నారో వివరించడం జరిగింది. డిపిగా పెట్టుకున్న ఫోటోలను మార్ఫింగ్ చేసి లైంగిక వేధింపులు,డబ్బు కోసం బెదిరింపులకు పాల్పడుతున్నారని,అందువలన డిపిగా అక్షరాలు లేదా సీనర్ ఇమేజ్‌లను పెట్టుకోవాలని అవగాహన కల్పించినట్లు ఏంసిఏ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.ఇలాంటి బెదిరింపులకు,వేధింపులకు ఎవరైనా గురైతే భయపడకుండా తల్లిదండ్రుల సహాయంతో సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో లేదా ఆన్‌లైన్ ద్వారా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి మరియు మహిళలకు అత్యవసర సహాయం కోసం 181కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.సామాజిక మాధ్యమాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని,అపరిచితులకు సామాజిక మాధ్యమాల ఖాతా వివరాలు తెలియవరచవద్దని,అమ్మాయిలు అబ్బాయిలతో ఫోటోలు దిగేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని,అబ్బాయిలు వాటిని దురిస్తునియోగపరిచే ప్రమాదం లేకపోలేదని ఎంసీఏ ప్రొఫెసర్ డాక్టర్ డి.సురేంద్ర వివరించారు.ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర పి.సురేష్,వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ,ప్రొఫెసర్ వీసిలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎ న్.వెంకట్రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,సలహాదారులు డాక్టర్



02. Free Mega Medical Camp (World Heart Day) on 11-09-2025 at Pedapalem



కెఎల్‌యు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



మంగళగిరి, సూర్య ప్రతినిధి: కెఎల్ యూనివర్సిటీ నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో దత్తత గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెదపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ గ్రామ ప్రజలకు సూచించారు. గురువారం దుగ్గిరాల మండలంలోని పెదపాలెం గ్రామంలో కెఎల్ యూనివర్సిటీ, ఆస్టర్ రమేష్, అమరావతి నేత్ర వైద్యశాల, పెదపాలెం గ్రామ పంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో ఉప ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలజిస్ట్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి, ఆర్థోపెడిక్ డాక్టర్ చేతన్, జనరల్ మెడిసిన్ డాక్టర్ దీప్తి మాట్లాడుతూ కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్నందున దోమలు ఉధృతి ఎక్కువగా ఉంటుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, ట్రాగునీరు, ఆహారం కలుషితం కావటం వలన టైఫాయిడ్, వాతావరణంలో మార్పుల వలన వైరల్ ఫీవర్స్ అధికంగా ఉన్నాయన్నారు. దోమ తెరలు వాడి, శుభ్రమైన పౌష్టికాహారం60% తీసుకోవాలని, రెండు రోజులకంటే జ్వరం ఉంటే సమీపంలో వైద్యులను సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. శిబిరంలో బీపీ, షుగరు, ఈసీజీ, ఎకో, నేత్ర పరీక్షలు, ఎముకలు, కీళ్ళ నొప్పులు, సాధారణ జ్వరాలు, జలుబు, దగ్గు, ఒళ్ల నొప్పులు తదితర రోగాలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారని, పెద్ద సమస్యలు ఉన్న వారిని ఆయా హాస్పటల్స్ కి సిఫార్సు చేసి ఆరోగ్య శ్రీ కింద వైద్య చికిత్స అందిస్తారని ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి వివరించారు. శిబిరానికి ఎన్ఎస్ఎస్ పీల్డ్ కోఆర్డినేటర్ ఎ.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లు, టెక్నీషియన్లు, ఎంఓటీసీ పి. సాయికృష్ణ, ఏఎన్ఎం ఎం. మేరీలత, గ్రామ కార్యదర్శి వెంకట్రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎన్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎన్.ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హనీబాబ్జాన్, జెసిఐ ప్రతినిధి రాజేంద్రరెడ్డి తదితరులు అభినందించారు.

ఆంధ్రప్రభ

కెఎల్‌యు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేసించుకుంటున్న సర్పంచ్ కృష్ణ ప్రసాద్

దుగ్గిరాల, సెప్టెంబర్ 11 (ఆంధ్రప్రభ) : కెఎల్ యూనివర్సిటీ నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. కెఎల్‌యు దత్తత గ్రామం పెదపాలెంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. పెదపాలెం గ్రామంలో కెఎల్ యూనివర్సిటీ, ఆస్టర్ రమేష్, అమరావతి నేత్ర వైద్యశాల, పెదపాలెం గ్రామ పంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో ఉప ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలజిస్ట్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి, ఆర్థోపెడిక్ డాక్టర్ చేతన్, జనరల్ మెడిసిన్ డాక్టర్ దీప్తి మాట్లాడుతూ కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందున దోమలు ఉధృతి ఎక్కువ ఉండటంతో వాతావరణంలో మార్పుల వలన వైరల్ ఫీవర్ బారిన పడకుండా జాగ్రత్తలు వివరించారు.అధికంగా ఉన్నాయన్నారు.వైద్య శిబిరంలో సాధారణ వ్యాధులు, బీపీ, షుగరు, ఈసీజీ, ఎకో, నేత్ర పరీక్షలు, ఎముకలు, కీళ్ల నొప్పులకి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

12/09/2025 | Guntur | Page : 11
Source : https://epaper.prabhanews.com

ఈనాడు
epaper.eenadu.net

వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగం

పెదపాలెం (దుగ్గిరాల), న్యూస్‌టుడే : కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ప్రజలకు ఉపయోగపడతాయని సర్పంచి పాటిబండ్ల కృష్ణప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు పుతుంబాక సాయికృష్ణ అన్నారు. గురువారం పెదపాలెంలో కేఎల్‌యూ ఎన్నెస్సెస్ విభాగం, ఆస్టర్ రమేష్, అమరావతి నేత్ర వైద్యశాల సంయుక్తంగా వైద్య శిబిరం నిర్వహించాయి. వివిధ వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమం సమన్వయకర్తలు డాక్టర్ పి. శ్రీకాంత్‌రెడ్డి, పి. సురేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Date : 12/09/2025 EditionName : ANDHRA PRADESH(AMARAVATI GUNTUR) PageNo :

ABN
ఆంధ్రజ్యోతి

పెదపాలెంలో వైద్య శిబిరం



పెదపాలెంలో జరిగిన వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్

దుగ్గిరాల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదపాలెంలో గ్రామ పంచాయతీ, కేఎల్ యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, ఎంపీటీసీ పుతుంబాక సాయికృష్ణ శిబిరాన్ని ప్రారంభించారు. బీపీ, మధుమేహం, కీళ్లనొప్పులు, కంటిసమస్యలు, వైరల్ జ్వరాలు తదితర ఆరోగ్య సమస్యలతో వచ్చిన ప్రజలకు వైద్యపరీక్షలు జరిపి అవసరమైన వారందరికీ ఉచితంగా మందులను అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రజలకు వివరించారు. డాక్టర్ పి. శ్రీకాంత్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ సురేశ్, డాక్టర్లు, టెక్నీషియన్లు, పీఎస్ వెంకట్రావు పాల్గొన్నారు.

12/09/2025 | Guntur District | Page : 9
Source : https://epaper.andhrajyothy.com

ప్రజారక్ష
PRAJA RAKSHA TELUGU DAILY
Prajaraksha Daily Epaper12 Sep 2025 - Page 3

పెదపాలెం, చినపాలెం ప్రజలకు కెఎల్ యు ఆధ్వర్యంలో

ఉచిత మెగా వైద్య శిబిరం



దుగ్గిరాల ప్రజాక్ష సెప్టెంబర్ 11 కెఎల్ యూనివర్సిటీ నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో దత్తత గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని పెదపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ గ్రామ ప్రజలకు సూచించారు. గురువారం దుగ్గిరాల మండలంలోని పెదపాలెం గ్రామంలో కెఎల్ యూనివర్సిటీ, ఆస్టర్ రమేష్, అమరావతి నేత్ర వైద్యశాల, పెదపాలెం గ్రామ పంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో ఉప ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలజిస్ట్ డాక్టర్ ప్రసాద్ రెడ్డి, ఆర్థోపెడిక్ డాక్టర్ చేతన్, జనరల్ మెడిసిన్ డాక్టర్ దీప్తి మాట్లాడుతూ కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్నందున దోమలు ఉధృతి ఎక్కువగా ఉంటుందని, తద్వారా డెంగ్యూ, మలేరియా, ట్రాగునీరు, ఆహారం కలుషితం కావటం వలన టైఫాయిడ్, వాతావరణంలో మార్పుల వలన వైరల్ ఫీవర్స్ అధికంగా ఉన్నాయన్నారు. దోమ తెరలు వాడి, శుభ్రమైన పౌష్టికాహారం తీసుకోవాలని, రెండు రోజులకంటే జ్వరం ఉంటే సమీపంలో వైద్యులను సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. శిబిరంలో బీపీ, షుగరు, ఈసీజీ, ఎకో, నేత్ర పరీక్షలు, ఎముకలు, కీళ్ళ నొప్పులు, సాధారణ జ్వరాలు, జలుబు, దగ్గు, ఒళ్ల నొప్పులు తదితర రోగాలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారని, పెద్ద సమస్యలు ఉన్న వారిని ఆయా హాస్పటల్స్ కి సిఫార్సు చేసి ఆరోగ్య శ్రీ కింద వైద్య చికిత్స అందిస్తారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి వివరించారు. శిబిరానికి ఎన్ఎస్ఎస్ పీల్డ్ కోఆర్డినేటర్ ఎ.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లు, టెక్నీషియన్లు, ఎంఓటీసీ పి. సాయికృష్ణ, ఏఎన్ఎం ఎం. మేరీలత, గ్రామ కార్యదర్శి వెంకట్రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎన్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎన్.ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హనీబాబ్జాన్, జెసిఐ ప్రతినిధి రాజేంద్రరెడ్డి తదితరులు అభినందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

వర్ష కాలంలో వచ్చే సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివిధ ఆసుపత్రులకు చెందిన డాక్టర్ల బృందం ప్రజలను హెచ్చరించారు. మండలంలోని పెదపాలెం గ్రామంలో కోనేరు లక్ష్మయ్య ఇంజనీరింగ్ కాలేజీ నేషనల్ సర్వీస్ సేవ పథకంలో భాగంగా గురువారం ఆస్టర్ రమేష్ అమరావతి నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో పెదపాలెం గ్రామంలో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన డెంగు మలేరియా, టైఫాయిడ్ పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు రకరకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు ప్రతాపరెడ్డి ఎముకల వైద్య నిపుణులు చేతన్ జనరల్ మెడిసిన్ కు చెందిన దీప్తి ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపాలెం గ్రామ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, గ్రామ కార్యదర్శి వెంకట్రావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేష్, నందన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

Date: 2025-09-12, Edition:Guntur, Pg.No: 7
Source: https://epaper.prajasakti.com

03. Awareness on Nutrition Food (Poshan Abhiyan)






ఆంధ్రప్రభ

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

తాడేపల్లి, సెప్టెంబరు 15 (ఆంధ్రప్రభ)



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న కెఎల్ యు విద్యార్థులు

ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవటం వలన ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చునని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలు, చిన్నపిల్లలు, కిశోర బాలికలు, వృద్దులు, అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పనిసరి అని తద్వారా సపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని కెఎల్ యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ సూచించారు. జాతీయ పోషకాహార వారోత్సవాలలో భాగంగా సోమవారం తాడేపల్లి మండలంలోని మెల్లంపూడి గ్రామంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏఐ డీఎస్ విభాగం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పోషకాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు గురించి వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఆకుకూరలు, కాయకూరలు, పండ్లు, పల్లీలు, నువ్వుల చిక్కీలు, పాలు, రాగిజావ, గుడ్లు, మాంసం, చేపలు తదితర పోషకాహారాన్ని తీసుకోవడం వలన రక్తహీనత సమస్య నుంచి బయటపడవచ్చునని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి వివరించారు. ప్రస్తుతం వస్తున్న వైరస్లు సీజనల్ వ్యాధులను తట్టుకోవాలంటే రోగనిరోధక శక్తి పెంచుకోవాలని, పోషకాహారంతోనే రోగనిరోధక శక్తిని పొందవచ్చునని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. జోనితిన్ సూచించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ జి.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఏఐ,డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వివిస్ వి.ప్రభాకర్ తదితరులు అభినందించారు.

విశాలాంధ్ర

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-తాడేపల్లి: ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవటం వలన ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చునని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు, కిశోర బాలికలు, వృద్దులు, అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పనిసరి అని తద్వారా సపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని కెఎల్ యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ సూచించారు. జాతీయ పోషకాహార వారోత్సవాలలో భాగంగా సోమవారం తాడేపల్లి మండలంలోని మెల్లంపూడి గ్రామంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏఐ, డీఎస్ విభాగం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పోషకాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు గురించి వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఆకుకూరలు, కాయకూరలు, పండ్లు, పల్లీలు, నువ్వుల చిక్కీలు, పాలు, రాగిజావ, గుడ్లు, మాంసం, చేపలు తదితర పోషకాహారాన్ని తీసుకోవడం వలన రక్తహీనత సమస్య నుంచి బయటపడవచ్చునని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి వివరించారు. ప్రస్తుతం వస్తున్న వైరస్లు సీజనల్ వ్యాధులను తట్టుకోవాలంటే రోగనిరోధక శక్తిని పొందవచ్చునని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి. జోనితిన్ సూచించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ జి.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఏఐ,డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వివిస్ వి.ప్రభాకర్ తదితరులు అభినందించారు.

సాక్షి

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



తాడేపల్లి రూరల్: జాతీయ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులు తాడేపల్లి రూరల్‌లోని మెల్లంపూడిలో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పోషకాహారం తీసుకుంటే కలిగే లాభాలను, ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి. జోనితిన్, ఫీల్డ్ కో ఆర్డినేటర్ పి. సురేష్, వలంటీర్లను వర్సిటీ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ తదితరులు అభినందించారు.

ABN ఆంధ్రజ్యోతి

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న కేఎల్ యూ విద్యార్థులు

తాడేపల్లి, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చని ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు కిశోరబాలికలు, వృద్దులు అనారోగ్యంతో బాధపడేవారు తప్పనిసరిగా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని కేఎల్‌యూ స్టూడెంట్స్ ఎఫైర్స్ డీన్ డాక్టర్ ప్రసాద్ సూచించారు. జాతీయ పోషకాహార వారోత్సవాల్లో భాగంగా మెల్లంపూడిలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏఐ అండ్ డీఎస్ విభాగం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఇంటింటికి వెళ్లి పోషకాహారం వల్ల కలిగే లాభాలు, వాటి ప్రాముఖ్యతను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి జోనితిన్, ఫీల్డ్ కోఆర్డినేటర్ పి సురేష్, వలంటీర్లను వీసీ సారధి వర్మ, ప్రోవీసీలు డాక్టర్ ప్రసాద్, రాజశేఖరరావు, వెంకట రామ్, డీన్లు డాక్టర్ హబీబుల్లా ఖాన్, ప్రభాకర్ తదితరులు అభినందించారు.

ప్రజాశక్తి

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం : డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న కెఎల్ యు విద్యార్థులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకోవటంతో ఆరోగ్యకరమైన జీవితం గడపవచ్చునని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు, కిశోర బాలికలు, వఅద్దులు, అనారోగ్య సమస్యలతో బాధపడేవారు తప్పనిసరి అని, తద్వారా సపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని కెఎల్ యూనివర్సిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్. ప్రసాద్ సూచించారు. జాతీయ పోషకాహార వారోత్సవాలలో భాగంగా సోమవారం ఎంటిఎంసీ పరిధిలోని మెల్లంపూడి గ్రామంలో యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో ఏఐ & డీఎస్ విభాగం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పోషకాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలు గురించి వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ఆఫీసర్ వి.జోనితిన్ మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ జి.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఏఐ,డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వివిస్ వి.ప్రభాకర్ తదితరులు అభినందించారు.

04. Cleaning of the Bus Shelter on 19-09-2025 at Revendrapadu, AI&DS






విశాలాంధ్ర

బస్సు షెల్టర్ శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు



విశాలాంధ్ర-దుగ్గిరాల: రేవేంద్రపాడు గ్రామంలో శుక్రవారం కెఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అపరిశుభ్రంగా ఉన్న బస్సు షెల్టర్ శుభ్రపరిచినట్లు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఏఐడీఎస్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యమైన వాతావరణం ఉంటుందని వివరించారు. కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్ అభినందించగా గ్రామ సర్పంచ్ పి.మరియమ్మ సహకారం అందించారు.

Date: 20/09/2025, Edition: 100(Guntur), Page: 5
Source : https://epaper.visalaandhra.com/

వార్త

20 Sep 2025 - Page 6

బస్సుషెల్టర్ శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



తాడేపల్లి,సెప్టెంబర్ 19,ప్రభాతవార్త : దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో శుక్రవారం కెఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అపరిశుభ్రంగా ఉన్న బస్సు షెల్టర్ను శుభ్రపరిచినట్లు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఏఐ అండ్ డిఎస్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు కూడా సేవా కార్యక్రమంలోపాల్గొన్నట్లు ఏఐ డీఎస్ విభాగాధిపతి డాక్టర్ వివిస్ వి.ప్రభాకర్ తెలిపారు.కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా వాలంటీర్లను యూనివర్సిటీ వీసి డాక్టర్ జి.పార్థసారథి వర్మ,ప్రో వీసీలు డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,స్టూడెంట్ ఆఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్ అభినందించగా గ్రామసర్పంచ్ పి.మరియమ్మ సహకారం అందించారు.

ఆంధ్రప్రభ

రేవేంద్రపాడులో కేఎల్‌యూ స్వచ్ఛతాహి సేవ



బస్‌షెల్టర్ శుభ్రం చేస్తున్న కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

దుగ్గిరాల, సెప్టెంబర్ 19(ఆంధ్రప్రభ): మండల పరిధిలోనిరేవేంద్రపాడు గ్రామంలో శుక్రవారం కెఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం నిర్వహించారు. వంతెన వద్ద అపరిశుభ్రంగా ఉన్న బస్సు షెల్టర్ శుభ్రపరిచినట్లు యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డితెలిపారు.స్వచ్ఛతహీసేవాకార్యక్రమంలో భాగంగా ఏఐడీఎస్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. బస్ షెల్టర్ ప్రాంగణంలోని గోడ పత్రికలను శుభ్రం చేసి, చెత్త వంటి వ్యర్థాలను తొలగించి నీటితో ప్రాంగణం మొత్తం శుభ్రం చేసారు. ప్రజలకు అందరికీ ఉపయోగపడే, ఉపయోగించు కునే బస్ షెల్టర్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించటం జరిగింది. స్థానికంగా ఉండే ప్రజలు కూడా సేవా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఏఐడీఎస్ విభాగాధిపతి డాక్టర్ వివిస్ వి. ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి. సురేష్ సమన్వయకర్తగా వ్యవహ రించగా వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రో వీసీలుడాక్టర్ ఏవీఎస్. ప్రసాద్,డాక్టర్ ఎన్. వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కె ఆర్ఎస్. ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్ అభినందించగా గ్రామసర్పంచ్ పి.మరియమ్మ సహకారం అందించారు.

05. Training the Public on Primary Medical Care (World First AID Day)









06. Awareness on Education for out of School Childrens





07. Campaign on the Harmful Effects of Single-Use Plastic on 20-09-2025 at Vaddeswaram





ఆంధ్రప్రభ

ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణం వైపు అడుగులు వేయాలి

తాడేపల్లి, సెప్టెంబర్ 20 (ఆంధ్రప్రభ): ప్రపంచానికే పెనుసవాలుగా మారిన ప్లాస్టిక్‌ని పూర్తిగా నివారించి ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణం వైప ు అడుగులు వేయాలని కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఎల్ఎస్. ప్రసాద్ సూచించారు. శనివారం తాడేపల్లి మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్, సీఏస్ఓ-2 విభాగం ఆధ్వర్యంలో వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్లాస్టిక్ వలన కలిగే హానికారక ప్రభావాల గురించి తెలిపే ప్లకార్డులు చేతబూని మన గ్రామం ప్లాస్టిక్ రహితం, ప్లాస్టిక్ వాడకండి పర్యావరణాన్నిరక్షాపండి, ప్లాస్టిక్ వాడకం క్యాన్సర్ కారకం, ప్లాస్టిక్ వాడకండి ప్రకృతిని కాపాడండి, ప్లాస్టిక్ లేని భవిష్యత్తు సురక్షితం, కాటన్ బ్యాగ్ వాడండి ప్లాస్టిక్ వదలండి, ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయించండి అనే నినాదాలు చేస్తూ పురవీధులలోర్యాలీ నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ హాలు క మ్ములో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. సీహెచ్.నాగమణి తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వలన భూమి, నీరు, గాలి కలుషితమై తద్వారా సమస్త జీవరాశులు ప్రమాదంలో పడుతుందని, ముఖ్యంగా నీరు, గాలి ద్వారా విషపుర్ణ రసాయనాల ద్వారా క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలు, హార్మోన్ల లోపాలు వస్తున్నాయని సీఏస్ఓ-2 విభాగాధిపతి డాక్టర్ వి.తిరుపతిరెడ్డి



మానవ హారం నిర్వహిస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

సూచించారు.కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను యూనివర్సిటీ పీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రోపీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ హనీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది అభినందించారు.

ABN ఆంధ్రజ్యోతి

ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణం వైపు అడుగులు వేయాలి

తాడేపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రపంచానికి పెను సవాలుగా మారిన ప్లాస్టిక్‌ను పూర్తిగా నివారించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణం వైపు అడుగులువేయాలని కేఎల్‌యూ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ ప్రసాద్ సూచించారు. శనివారం మండలంలోని వడ్డేశ్వరంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్, సీఏస్ఓ 2 విభాగం ఆధ్వర్యంలో వలంటీర్లు, విద్యార్థులు గ్రామ పంచాయతీ సిబ్బంది ప్లకార్డులు చేబూని ప్లాస్టిక్ వాడకండి. పర్యావరణాన్ని కాపాడండంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీహాల్‌లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛంద ప్ర ప్రతిజ్ఞచేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా మ్ ఆఫీసర్ డాక్టర్ నాగమణి, సీఏస్ఓ 2 విభాగాధి పతి డాక్టర్ తిరుపతిరెడ్డి, వీక్షకోఆర్డినేటర్ వీ నురేష్, ప్రోగ్రామ్‌కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

21/09/2025 | Guntur District | Page : 10

ప్రజారక్ష

PRAJA RAKSHA TELUGU DAILY

Prajaraksha Daily Epaper21 Sep 2025 - Page 4

ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణం వైపు అడుగులు వేయాలి: ర్యాలీ, మానవహారం



తాడేపల్లి ప్రజారక్ష సెప్టెంబర్ 20 ప్రపంచానికే పెనుసవాలుగా మారిన ప్లాస్టిక్ ని పూర్తిగా నివారించి ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణం వైపు అడుగులు వేయాలని కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కెఎల్ఎస్.ప్రసాద్ సూచించారు. శనివారం తాడేపల్లి మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్, సీఏస్ఓ-2 విభాగం ఆధ్వర్యంలో వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్లాస్టిక్ వలన కలిగే హానికారక ప్రభావాల గురించి తెలిపే ప్లకార్డులు చేతబూని మన గ్రామం ప్లాస్టిక్ రహితం, ప్లాస్టిక్ వాడకండి పర్యావరణాన్ని కాపాడండి, ప్లాస్టిక్ వాడకం క్యాన్సర్ కారకం, ప్లాస్టిక్ వాడకండి ప్రకృతిని కాపాడండి, ప్లాస్టిక్ లేని భవిష్యత్తు సురక్షితం, కాటన్ బ్యాగ్ వాడండి ప్లాస్టిక్ వదలండి, ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయించండి అనే నినాదాలు చేస్తూ పురవీధులలోర్యాలీ నిర్వహించారు అనంతరం కమ్యూనిటీ హాలు కూడలిలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. సీహెచ్.నాగమణి తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వలన భూమి, నీరు, గాలి కలుషితమై తద్వారా సమస్త జీవరాశులు ప్రమాదంలో పడుతుందని, ముఖ్యంగా నీరు, గాలి ద్వారా విషపుర్ణ రసాయనాల ద్వారా క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలు, హార్మోన్ల లోపాలు వస్తున్నాయని సీఏస్ఓ-2 విభాగాధిపతి డాక్టర్ వి.తిరుపతిరెడ్డి సూచించారు. కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ సమన్వయకర్తగా వ్యవహరించగా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లను యూనివర్సిటీ పీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రోపీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ హనీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు అభినందించారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ప్లాస్టిక్‌ను నివారించాలని ర్యాలీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ప్రపంచానికే పెనుసవాలుగా మారిన ప్లాస్టిక్‌ని పూర్తిగా నివారించి ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్లాస్టిక్ రహిత గ్రామ నిర్మాణం వైపు అడుగులు వేయాలని కెఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కె.ఆర్.ఎస్. ప్రసాద్ సూచించారు. శనివారం తాడేపల్లి మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే హానికర ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. వాలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ హాలు కూడలిలో మానవహారం ఏర్పాడు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. సీహెచ్.నాగమణి, డాక్టర్ బి.తిరుపతిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, యూనివర్సిటీ పీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

Date: 2025-09-21, Edition:Guntur, Pg.No: 7
Source: https://epaper.prajasakti.com

సాక్షి

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి



ర్యాలీ చేస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

తాడేపల్లి రూరల్: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని కేఎల్‌యూ విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కె.ఆర్.ఎస్. ప్రసాద్ కోరారు. శనివారం తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరంలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌తో కలిగే హానికర ప్రభావాలపై వర్సిటీ ఎన్ఎస్ఎస్, సీఏస్ఓ-2 విభాగాల ఆధ్వర్యంలో వలంటీర్లు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడండి అంటూ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకండి, ప్రకృతిని కాపాడండి, ప్లాస్టిక్ లేని భవిష్యత్ సురక్షితం, కాటన్ బ్యాగ్స్ వాడండి అంటూ అవగాహన కల్పించారు. అనంతరం కమ్యూనిటీ హాల్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ నాగమణి, సీఏస్ఓ-2 విభాగాధిపతి డాక్టర్ వి. తిరుపతి రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వలంటీర్లు పాల్గొన్నారు. వారిని వర్సిటీ పీసీ పార్థసారథి వర్మ, ప్రో పీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ హనీబుల్లా ఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం కో ఆర్డినేటర్ డాక్టర్ పీ. శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

21/09/2025 | Mangalagiri | Page : 3
Source : https://epaper.sakshi.com/

08. Awareness on Rainwater Harvesting on 22-09-2025 at Pedavadlapudi



09. Swachhata Hi Seva (Ek Din Ek ghanta Ek Saath) on 25-9-25 at Seethanagaram







ప్రజా రక్ష
PRAJA RAKSHA TELUGU DAILY
Prajaraksha Daily Epaper26 Sep 2025 - Page 5

ఘనంగా ఏక్ దిన్ -ఏక్ సాత్- ఏక్ గంట...

తాడేపల్లి ప్రజారక్ష సెప్టెంబరు 25 కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ సాత్ ఏక్ గంట అనే శ్రమదాన కార్యక్రమాన్ని స్వచ్ఛ ఉత్సవ్ 2025 పేరుతో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ప్రకాశం బ్యారేజ్ సీతానగరం ఘాట్ ను నగరపాలక సంస్థ కమిషనర్ అలీం భాషా, అడిషనల్ కమిషనర్ శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మునిసిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు, పారిశుద్ధ్య సిబ్బంది, మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజలను కలుపుకొని ఘాట్ లో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరచడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద్ర డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మితో పాటు కూటమి నాయకులు, క్రేవెల్ యూనివర్సిటీ విద్యార్థులు వివిధ స్కూల్ విద్యార్థులు ప్రిన్సిపల్స్, టీచర్స్, సిబ్బంది పాల్గొని చెత్తని తొలగించి భారీ క్లీన్ డ్రైవ్ నిర్వహించడంతో పాటు, క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా అని స్లోగన్ ఇచ్చి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి వారంలో ఒక్కరోజు ఒక్క గంటయినా తమ ఇంటి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధతో శ్రమదానం చేయాలని, ప్రతిరోజు ఇంటి వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకే చెత్తని తడి పొడి చెత్తలుగా వేరుచేసి అందించాలని, అందరూ పర్యావరణ మిత్రులుగా మారి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువుల్ని వినియోగించాలని తద్వారా

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత స్వచ్ఛ మంగళగిరి తాడేపల్లి నగరపాలక సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నగరంలో గల పలు వార్డ్ సచివాలయం పరిధిలో స్థానిక వార్డ్ ఇంచార్జ్ లు, వార్డు ప్రజలు, ఎస్ హెచ్ జీ మెంబెర్స్, సచివాలయ సిబ్బంది అందరూ కలసి మెగా క్లీన్‌నెస్ డ్రైవ్ మరియు మొక్కలు నాటే కార్యక్రమాలు, స్వచ్ఛత ప్రతిజ్ఞ, స్వచ్ఛ ఉత్సవ్ ర్యాలీలు, హెల్మ్ కంపోస్టింగ్ - టెర్రస్ గార్డెనింగ్, ప్లాస్టిక్ నిషేధంపై, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజాశక్తి

సీతానగరంలో శ్రమదానం

ప్రజాశక్తి- తాడేపల్లి

స్వచ్ఛ ఉత్సవ్ 2025 పేరుతో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో సీ సీతానగరంలో గురువారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రకాశం బ్యారేజ్ వద్ద గల సీతానగరం ఘాట్ ను కమిషనర్ అలీం భాషా, అడిషనల్ కమిషనర్ శ్రీమతి శకుంతల, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మునిసిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థలు, పారిశుద్ధ్య సిబ్బంది , మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజలను కలుపుకొని ఘాట్ లో ఉన్న చెత్తను తొలగించి శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద్ర డైరెక్టర్ శ్రీమతిఆరుద్ర భూలక్ష్మి, సత్యన్నారాణ, (టీడీపీ) ఇట్టా భాస్కర్ రావు, (టీడీపీ) అంబటి తిరుపతి రావు, (జనసేన) కూటమి నాయకులు,క్రేవెల్ యూనివర్సిటీ విద్యార్థులు వివిధ స్కూల్ విద్యార్థులు ప్రిన్సిపల్స్/టీచర్స్ మరియు సిబ్బంది పాల్గొని చెత్తని తొలగించుటకు భారీ క్లీన్ డ్రైవ్ ఇన్ ఇండియా - గ్రీన్ ఇండియా అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కమిషనర్ అలీం భాష మాట్లాడుతూ నగరంలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన కలిగి వారంలో ఒక్కరోజు ఒక్క గంటయినా తమ ఇంటి పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధతో శ్రమదానం చేయాలని పిలుపునిచ్చారు.



10. Role of People in Protecting the Ozone Layer on 26-09-2025 at Prathuru, ECE



ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

ఓజోన్ పొర రక్షణలో ప్రజల పాత్ర కీలకం

ప్రజాశక్తి – తాడేపల్లి రూరల్

కాలుష్యం కారణంగా ఓజోన్ పొర నాణ్యత తగ్గటం వలన ఆరోగ్యానికి, పర్యావరణానికి, జీవవైవిధ్యానికి ప్రతికూలంగా మారి సమస్త జీవరాశుల మనుగడే ప్రమాదంలో ఉందని, దీని పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం కీలకమని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి విభాగం అధికారి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఎంటిఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామంలో యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈసీఈ విభాగం వాలంటీర్లు "ఓజోన్ పొర పరిరక్షణలో ప్రజల పాత్ర" అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఓజోన్ పొర నాణ్యత తగ్గటం వలన ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి అతివృష్టి, అనావృష్టి కారణంగా జీవన విధానం తీవ్రమైన ఒడిదుడుకులకు గురవుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎస్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఐ.గోవర్ధని తదితరులు పాల్గొన్నారు.



సాక్షి

ఓజోన్ పొర రక్షణపై అవగాహన

తాడేపల్లి రూరల్: వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ ఈసీఈ విభాగం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యాన శుక్రవారం ప్రాతూరు గ్రామంలో ప్రజలకు ఓజోన్ పొర రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వర్సిటీ విద్యార్థి విభాగం అధికారి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కాలుష్యం కారణంగా ఓజోన్‌పొర నాణ్యత తగ్గడంతో ఆరోగ్యానికి, పర్యావరణానికి, జీవ వైవిధ్యానికి ప్రతికూలంగా మారి సమస్త జీవరాశుల మనుగడే ప్రమాదంలో ఉందన్నారు. ప్రతిఒక్క వైవిధ్యంతో అతివృష్టి, అనావృష్టి కారణంగా జీవన విధానం భీభత్సమైన ఒడిదొడుకులకు గురవుతోందని గ్రామస్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంతరెడ్డి, వీళ్ల కో ఆర్డినేటర్ వీ. సురేష్ వలంటీర్లను, వర్సిటీ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంతరెడ్డి, వీళ్ల కో ఆర్డినేటర్ వీ. సురేష్ వలంటీర్లను, వర్సిటీ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ఓఎస్ డాక్టర్ ఎం.సుబ్బారావు, డాక్టర్ ఎ.గోవర్ధన తదితరులు అభినందించారు.

27/09/2025 | Mangalagiri | Page : 11
Source : https://epaper.sakshi.com/



ABN ఆంధ్రజ్యోతి

ఓజోన్ పొర రక్షణపై అవగాహన

తాడేపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రజ్యోతి): ఓజోన్ పొర పరిరక్షణపై కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధికారి డాక్టర్ కెఆర్ ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాతూరులో అవగాహన కల్పించారు. యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్, ఈసీఈ విభాగం వలంటీర్లు అవగాహన కల్పించారు.

27/09/2025 | Guntur District | Page : 12
Source : https://epaper.andhrajyothy.com



ఆంధ్రప్రభ

ఓజోన్ పొర రక్షణలో ప్రజల పాత్ర కీలకం

తాడేపల్లి, సెప్టెంబరు 26 (ఆంధ్రప్రభ) : కాలుష్యం కారణంగా ఓజోన్ పొర దెబ్బతిని ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయని, దీని పరిరక్షణకు ప్రజలు భాగస్వాములు కావాలని కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధికారి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి మండలంలోని ప్రాతూరు గ్రామంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈసీఈ విభాగం వాలంటీర్లు ఓజోన్ పొర పరిరక్షణలో ప్రజల పాత్ర అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. పరిశ్రమలు, వాహనాలు, ఫ్లాస్టిక్, రబ్బరు, ఇంధన దహనం, రసాయనాలు గాలిలోకి వీటి కావడం, అగ్ని ప్రమాదాలు, పొగ తదితర వాటి ద్వారా కాలుష్యం ఏర్పడి వాతావరణంలోకి హానికారక వాయువులు విడుదల కావడం వలన ఓజోన్ పొర రక్షణకు తోడ్పడే ప్రభుత్వ ప్రైవేటురంగాలు ఏర్పడి అవసరమని, అవగాహన కార్యక్రమం తీరడం విధానం తీవ్రమైన ఒడిదుడుకులకు గురవుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పిశ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఎన్ఎస్ఎస్ వీళ్ల కోఆర్డినేటర్ వీ.సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ఓఎస్ డాక్టర్ ఎం.సుబ్బారావు, డాక్టర్ ఎ.గోవర్ధన తదితరులు అభినందించారు.



వార్త

27 Sep 2025 - Page 7

ఓజోన్ పొర రక్షణలో ప్రజల పాత్ర కీలకం

తాడేపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) : కాలుష్యం కారణంగా ఓజోన్ పొర దెబ్బతిని తద్వారా ఏర్పడుతున్న ప్రతికూల ప్రభావాలు మానవ మనుగడకు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో ఓజోన్ పొర పరిరక్షణలో ప్రజల పాత్ర కీలకమని కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగం అధికారి డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం తాడేపల్లి మండలంలోని ప్రాతూరు గ్రామంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈసీఈ విభాగం వాలంటీర్లు ఓజోన్ పొర పరిరక్షణలో ప్రజల పాత్ర అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. పరిశ్రమలు, వాహనాలు, ఫ్లాస్టిక్, రబ్బరు, ఇంధన దహనం, రసాయనాలు గాలిలోకి వీటి కావడం, అగ్ని ప్రమాదాలు, పొగ తదితర వాటి ద్వారా కాలుష్యం ఏర్పడి వాతావరణంలోకి హానికారక వాయువులు విడుదల కావడం వల్ల ఓజోన్ పొర రక్షణకు తోడ్పడే ప్రభుత్వ ప్రైవేటురంగాలు ఏర్పడి అవసరమని, అవగాహన కార్యక్రమం తీవ్రమైన ఒడిదుడుకులకు గురవుతుందని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఎన్ఎస్ఎస్ వీళ్ల కోఆర్డినేటర్ వీ.సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ఓఎస్ డాక్టర్ ఎం.సుబ్బారావు, డాక్టర్ ఎ.గోవర్ధన తదితరులు అభినందించారు.

KLEF NSS EVENTS CONDUCTED

Oct, 2025

01. Awareness to the Public on Eco-Friendly Diwali on 17-10-2025 at Pedavadlapudi





02. Agriculture Volunteers Raising Awareness on Mosquito Breeding Sites on 25-10-2025 at Duggirala



03. Awareness on snake bite prevention for farmers on 27-12-2025 at Duggirala





04. Donation of Essential Items to orphanage Childrens (Daan Utsav) on 31-10-2025 at Chinakakani



05. Vijayawada Utsav on 12-10-2025 at Vijayawada



KLEF NSS EVENTS CONDUCTED

Nov, 2025

01. Distribution of Education Meterial on 01-11-2025 at Gundimeda, Mech





02. Training on Sustainable Water Management Techniques on 01-11-2025 at Atmakur, AI&DS





03. Essay Writing Competition to School Students on 04-11-2025 at Pedapalem, CS&IT



04. Vanam Manam (Plantation Program) on -08-2025 at KLEF Campus, CSE-2



ఈనాడు
epaper.eenadu.net

సీవీ రామన్ జయంతి

తాడేపల్లి, న్యూస్‌టుడే: శాస్త్రవేత్త సీవీ రామన్ జయంతిని వడ్డేశ్వరం వద్ద ఉన్న కేఎల్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవరణలో మొక్కలు నాటారు. ఆచార్య డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ తిరుపతి తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Date : 08/11/2025 EditionName : ANDHRA PRADESH (AMARAVATI GUNTUR) PageNo :

ఆంధ్రప్రభ

మొక్కలను దత్తత తీసుకుని సంరక్షించాలి

తాడేపల్లి, నవంబర్ 7 (ఆంధ్రప్రభ) : కెఎల్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటటంతోపాటు వాటిని దత్తత తీసుకుని సంరక్షించాల్సిన బాధ్యతలను కూడా తీసుకోవాలని స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం భౌతిక



మొక్కలు నాటుతున్న డాక్టర్ కే.ఆర్.ఎస్ ప్రసాద్, వాలంటీర్లు

శాశ్వత సర్ సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని యూనివర్సిటీ పరిసరాలలో వాలంటీర్లు, అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటినట్లు ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, వృక్షాలు మన ఆక్సిజన్‌కి మూలమని, వాటిసంరక్షణ భవిష్యత్ తరాలకు అవసరమని సీఎస్ఈ-2 విభాగాధిపతి డాక్టర్ బి.తిరుపతిరెడ్డి తెలిపారు. చెట్లు వలన కేవలం ఆహారం, నీడ, గాలి మాత్రమే కాకుండా, వాతావరణ మార్పులను నియంత్రించే సహజ పరిష్కారంగా పని చేస్తుందని, పరిశ్రమల వల్ల వాహనాల వల్ల ఏర్పడే కాలుష్యాన్ని శోషించి గాలి శుభ్రపరుస్తాయని ఉపవిభాగాధిపతి డాక్టర్ కెవిడి.కిరణ్,ఆచార్యులు డాక్టర్ ఎంఎస్ఆర్.ప్రసాద్ లు వివరించారు.

08/11/2025 | Guntur | Page : 16
Source : https://epaper.prabhanews.com

ప్రజారక్ష
Prajaraksha Daily Epaper08 Nov 2025 - Page 5

మొక్కలను దత్తత తీసుకుని సంరక్షించాలి: డీన్ ప్రసాద్



తాడేపల్లి ప్రజారక్ష నవంబర్ 7 కెఎల్ యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటటంతోపాటు వాటిని దత్తత తీసుకుని సంరక్షించాల్సిన బాధ్యతలను కూడా తీసుకోవాలని స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని యూనివర్శిటీ పరిసరాలలో వాలంటీర్లు, అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటినట్లు ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, వృక్షాలు మన ఆక్సిజన్‌కి మూలమని, వాటిసంరక్షణ భవిష్యత్ తరాలకు అవసరమని సీఎస్ఈ-2 విభాగాధిపతి డాక్టర్ బి.తిరుపతిరెడ్డి తెలిపారు. చెట్లు వలన కేవలం ఆహారం, నీడ, గాలి మాత్రమే కాకుండా, వాతావరణ మార్పులను నియంత్రించే సహజ పరిష్కారంగా పని చేస్తుందని, పరిశ్రమల వల్ల ఏర్పడే కాలుష్యాన్ని శోషించి గాలి శుభ్రపరుస్తాయని ఉపవిభాగాధిపతి డాక్టర్ కెవిడి.కిరణ్,ఆచార్యులు డాక్టర్ ఎంఎస్ఆర్.ప్రసాద్ లు వివరించారు. "కార్యక్రమంలో భాగస్వాములైన వాలంటీర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేసినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సీహెచ్.నాగమణి తెలిపారు. కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన పి.సునీక్, వాలంటీర్లను యూనివర్శిటీ వీసీ డాక్టర్ ఉపేంద్రకుమార్, ప్రోవీసీలు డాక్టర్ ఏవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ డాక్టర్ హాబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

సాక్షి

మొక్కలను సంరక్షించాలి



తాడేపల్లి రూరల్: మొక్కలను దత్తత తీసుకుని వాటిని సంరక్షించాలని వీసీయేమ్ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో వీసీ రామన్ జయంతిని పురస్కరించుకుని వలంటీర్లు అధ్యాపకులతో కలసి మొక్కలు నాటారు. అనంతరం దానోత్సవం కార్యక్రమంలో భాగస్వాములైన వలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సీఎస్ఈ-2 విభాగాధిపతి డాక్టర్ టి. తిరుపతి రెడ్డి, ఉప విభాగాధిపతి డాక్టర్ కేవీకే కిరణ్, అధ్యాపకులు డాక్టర్ ఎంఎస్ఎస్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ నాగ మణి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ సమన్వయ కర్త పి.సునీక్షన, వలంటీర్లను వర్సిటీ వీసీ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎస్. వెంకట్రామ్, డాక్టర్ కె. రాజశేఖరరావు తదితరులు అభినందించారు.

08/11/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

05. Campaign on Diabetes on 24-11-2025 at Srungarapuram, Pharmacy



సాక్షి

ప్రజలకు అనారోగ్య సమస్యలపై అవగాహన



బుగ్గారాం మండలం శృంగారపురం గ్రామంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమం

తాడేపల్లిరూరల్: కాలానుగుణంగా ప్రజల జీవనశైలి కూడా మారుతుందని.. పౌష్టికాహారాన్ని వదిలి జంక్‌ఫుడ్ తీసుకోవడంతో ఊబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలు రావడంతో రోగనిరోధక శక్తి తగ్గిపోవడంతో అనేక రోగాలు చుట్టుముడుతున్నాయని ఫార్మసీ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.సుప్రియ అన్నారు. కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మంగళవారం బుగ్గారం మండలంలోని శృంగారపురం గ్రామంలో ఫార్మసీ వాలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఎన్‌సీడీలను నివారించండి, మధుమేహాన్ని నియంత్రించండి అనే అంశంపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ చక్రపాణి మాట్లాడుతూ.. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఎ.వి.ఎస్.ప్రసాద్, డాక్టర్ ఎస్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ డాక్టర్ హాబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

26/11/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

వార్త
26 Nov 2025 - Page 7

జీవనశైలిలో మార్పులతో అనారోగ్య సమస్యలు



తాడేపల్లి,నవంబర్ 25,(ప్రభావార్త)కాలాను గుణంగా ప్రజల జీవనశైలి కూడా మారుతుందని, పౌష్టికాహారాన్ని వదిలి జంక్ ఫుడ్ తీసుకోవడంతో ఊబకాయం, మధుమేహం,రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలు రావడంతో రోగనిరోధక శక్తి తగ్గిపోవడంతో అనేక రోగాలు బారినపడుతారని సోకులంతో ఫ్లూ,క్షయ,హెపటైటిస్ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉందని కెఎల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.సుప్రియ ప్రజలకు సూచించారు.కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మంగళవారం బుగ్గారాల మండలంలోని శృంగారపురం గ్రామంలో ఫార్మసీ వాలంటీర్లతో కలసి ఇంటింటికి వెళ్ళి "ఇన్ఫెక్షన్లను నివారించండి-మధుమేహాన్ని నియంత్రించండి" అనే అంశంపై అవగాహన కల్పించినట్లు ఫార్మశీ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ చక్రవర్తి పేర్కొన్నారు.దగ్గు,తుమ్ములు, ద్వారా అపరికుబ్రమైన ప్రదేశాలను తాకి నోరు,ముకులు అంటుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్లు సోకి రోగాల బారినపడతారని వివరించారు.ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సునీక్,వాలంటీర్లను యూనివర్సిటీ వీసీలు డాక్టర్ జి.పార్థసారథివర్మ,డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎస్.వెంకట్రామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్,డాక్టర్ హాబీబుల్లా ఖాన్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్‌రెడ్డి అభినందించారు.

KLEF NSS EVENTS CONDUCTED

Dec, 2025

01. Campaign on HIV-AIDS Transmission on 12-12-2025 at Vaddeswaram, Pharmacy





అవగాహన ద్వారా ఎయిడ్స్ వ్యాధిని నివారించవచ్చు

టాటూ పరికరాల అపరిశుభ్రతతో ఎయిడ్స్ ముప్పు.

కెఎల్ యు డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్.



విజయవాడ సెంట్రల్, డిసెంబర్ 12 (మనం న్యూస్)i ప్రస్తుతం సమాజంలో చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరిని చూసి మరొకరు శరీరంపై టాటూలు (పచ్చ బొట్టు) రాయించుకోవటం ఫ్యాషన్ గా మారిందని, ముఖ్యంగా యువత ఆకర్షితులవుతుల్లై టాటూలు వ్రాయించుకోవటం వలన ఎయిడ్స్ వంటి వ్యాధులను కొనితెచ్చుకుంటున్నారని, ప్రజలు అవగాహనతోనే దానిని నివారించవచ్చునని కెఎల్ యూనివర్శిటీ స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ ఎలా వస్తుందనే అంశంపై కాలేజ్ ఆఫ్ ఫార్మశీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. అపరిశుభ్రమైన పరికరాలు, రీయూజ్ చేసే సూదులు, సెలూన్లలో ఒకరికి చేసిన బ్లేడ్ తో మరొకరి షేవింగ్ చేయటం, శానిటైజేషన్ లేకుండా 'టాటూలు వేయించటం వలన ఒకరి రక్తం ద్వారా మరొకరికి హెచ్ఐవీ, ఎయిడ్స్, హెపటైటిస్, చర్మ క్యాన్సర్లు వంటి ప్రమాదకర వ్యాధులు సోకే అవకాశం అధికంగా ఉంటుందని ఫార్మశీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చక్రవర్తి సూచించారు. 'టాటూ'లు వేయించుకున్న వారికి ప్రమాదకరమైన వ్యాధులు సోకటంతోపాటు అత్యవసర సమయంలో వారి కుటుంబ సభ్యులకు రక్తదానం కూడా చేసే అవకాశం ఉండదని అవగాహన కల్పించటంతోపాటు ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, లక్షణాలు ఏంటో, ఎక్కడ చికిత్స తీసుకోవాలి తదితర అంశాలపై వివరించినట్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, ఫార్మశీ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.సుప్రియ, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన ఎన్ఎస్ఎస్ ఫీల్ కోఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ పీసీ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రోపీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డీన్ సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

మనం

https://www.manamepaper.com/clip/174681
Vijayawada (13-12-2025)

02. Blood Donation Camp on 17-12-2025 at KLEF Campus





ABN ఆంధ్రజ్యోతి

కేఎల్‌యూలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

రక్తదాన ప్రాధాన్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కేఎల్‌యూ స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ కేఆర్ ఎస్ ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. బుధవారం కేఎల్‌యూలో యూత్ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్త దాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. మానవత్వానికి ప్రతీక రక్తదానమని డాక్టర్ ఆర్ సుప్రియ అన్నారు.

18/12/2025 | Guntur District | Page : 9
Source : https://epaper.andhrajyothy.com

ఈనాడు epaper.eenadu.net

కేఎల్‌యూ విద్యార్థుల రక్తదానం



రక్తదాతకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న వర్సిటీ ప్రతినిధులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో యూత్ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్తంగా బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించింది. రోడ్డు ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, క్యాన్సర్ వంటి వ్యాధులు సోకితే అత్యవసరంగా రక్తం కావాల్సి ఉంటుంది. ఆలాంటి వారికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, అసోసియేట్ డీన్ డాక్టర్ శాంతిశ్రీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణశర్మ తదితరులు పాల్గొన్నారు.

Date : 18/12/2025 EditionName : ANDHRA PRADESH (AMARAVATI GUNTUR) PageNo :

జ్యోతి
18 Dec 2025
Jyothi

మానవత్వానికి ప్రతీక రక్తదానం



మంగళగిరి - తాడేపల్లి

రక్తదానం చేసిన విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న డాక్టర్ సుప్రియ, పక్కన వీసీ డాక్టర్ కోనేరు సత్యనారాయణ, ప్రోపీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్రామ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆర్ సుప్రియ, ఫార్మశీ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ వెంకట్రామ్, ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి సురేష్ తదితరులు

సాక్షి

రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి



రక్తదానం చేస్తున్న కేఎల్‌యూ విద్యార్థిని

తాడేపల్లి రూరల్: రక్తదానం చేయడానికి ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కేఎల్‌యూ అసోసియేట్ డీన్ డాక్టర్ శాంతిశ్రీ పిలుపునిచ్చారు. బుధవారం తాడేపల్లి రూరల్ పరిధి వడ్డేశ్వరంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన శాంతిశ్రీ మాట్లాడుతూ.. కేఎల్ యూనివర్సిటీ యూత్ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రమాదాలు, శస్త్ర చికిత్సలు, తలసేమియా, క్యాన్సర్ వంటి వేల అత్యవసర సందర్భాల్లో సమయానికి రక్తం అందక ప్రాణాపాయం జరుగుతుందని.. రక్తదాన ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని అన్నారు. రెడ్‌క్రాస్ గుంటూరు, అమెరికన్ క్యాన్సర్ కేర్ ఫుడ్ సెంటర్, విజయవాడ వైద్యులు, సిబ్బంది రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. అనంతరం దాతలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ ఐ.సత్యనారాయణ శర్మ ఐమోతులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యుల ప్రొఫెసర్ ఇవరాపల్లి డాక్టర్ ఆర్.సుప్రియ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, ప్రోపీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ఫ్రీస్టైల్ డాక్టర్ వి.రాజేష్, డాక్టర్ జి.వరప్రసాద్, ఫ్రీస్టైల్ డాక్టర్ కె.సుబ్బారావు, ఫ్రీస్టైల్ డాక్టర్ జి.వరప్రసాద్, ఫ్రీస్టైల్ డాక్టర్ పి.సాయిబాబయ్య, ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ పి.సురేష్ తదితరులు అభినందించారు.

18/12/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

03. Awareness to the Public About Consumer Rights on 22-12-2025 Atmakur, AI&DS





సాక్షి

వినియోగదారులకు హక్కులపై అవగాహన

మంగళగిరి టౌన్: వినియోగదారులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని కేఎల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగమైన డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ సూచించారు. మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్, ఏఐఅండ్‌డీఎస్ విభాగాల ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై సోమవారం వలంటీర్లు ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినియోగదారులు కొనుగోలు చేసే ఉత్పత్తుల నుంచి కారు, ధర, తయారీ తేదీ, గడువు తేదీ, కంపెనీ వివరాలు, నాణ్యత తదితరాల వివరాలు, అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. నాణ్యత లేని ఉత్పత్తులు, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, సేవా లోపాల వల్ల నష్టాలు జరిగితే కేసు వేసి న్యాయపరిహారం పొందే హక్కు ఉంటుందని వివరించారు. అందుకు 1800 114000, 88000

హక్కులపై అవగాహన కల్పిస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

01915, 1915 నంబర్‌లకు ఫోన్ చేసి అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ జోనిథిన్, వీఓ కోఆర్డినేటర్ నరేష్, వలంటీర్లను వర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీ ఎస్ఎన్‌ప్రసాద్, కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎస్.మొగిలయ్య, డీన్ డాక్టర్ హనీబుల్లా ఖాన్ తదితరులు అభినందించారు.

23/12/2025 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/



ఈనాడు
epaper.eenadu.net

వినియోగదారుల హక్కులపై అవగాహన

తాడేపల్లి, న్యూస్‌టుడే: వినియోగదారుల హక్కులపై గ్రామీణులకు కేఎల్‌యూ విద్యార్థులు సోమవారం అవగాహన కల్పించారు. ఆత్మకూరులో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన విద్యార్థులు వస్తువులు కొనుగోలు, సేవల వినియోగంలో అనుసరించాల్సిన నిబంధనలను వినియోగదారుల హక్కులు అంటారని వివరించారు. వీటిపై అవగాహన ఉంటే నాణ్యత లేని ఉత్పత్తులు కొని మోసపోయినప్పుడు తగు న్యాయ సహాయం పొందవచ్చన్నారు. కేఎల్‌యూ విద్యార్థి విభాగం అధిపతి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, డాక్టర్ వీఎస్ ప్రభాకర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Date : 23/12/2025 EditionName : ANDHRA PRADESH(AMARAVATI GUNTUR) PageNo :

04. Awareness on Human Rights on 23-12-2025 at Veerulapalem, CSE-4







05. Campaign on Energy Conservation on 31-12-2025 at Revendrapadu, CSE-3







06. Awareness on the Causes of Cancer on 31-12-2025 at Kolanukonda, Pharmacy



07. Girl Child Protection



nirf NATIONAL INSTITUTIONAL 2025 RANKING FRAMEWORK

(Ministry of Human Resource Development, Govt. of India)



Includes IIT's, IIM's, IIIT's, IISc, NIT, State & Central Govt. Institutions

nirf-Innovation
National Institutional Ranking Framework For Innovation
Ministry of Education, Government of India

RANK BAND 11-50